జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 12 సంచిక 254 విశాఖపట్నం | సోమవారం 31 మే 2021 | 8 పేజీలు | వెల : 5.00

## ఆక్సిజన్ సరఫరానే అసలైన సవాల్:మోదీ




న్యూఢిల్లీ,మే 30, ప్రజాపాలన ప్రతినిధి: దేశంలో కరోనా ఫస్ట్‌వేవ్‌ను సమర్థంగా ఎదుర్కొన్నామని, కానీ సెకండ్ వేవ్ సందర్భంగా ఆక్సిజన్ సరఫరా ప్రధాన సవాల్‌గా మారిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. మన్ కీ బాత్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఆలిండియా రేడియోలో మాట్లాడిన ప్రధాని.. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజల ప్రాణాలను నిలువడానికి అవసరమైన ఆక్సిజన్‌ను తరలించడంలో లోకో పైలెట్లు, వైమానిక దళ పైలెట్లు, సిబ్బంది నిరంతరం శ్రమిస్తున్నారని ప్రధాని కొనియాడారు. విదేశాల నుంచి ఆక్సిజన్ కంటెయినర్లను తరలించడంలో వాయుసేన కీలకపాత్ర పోషిస్తున్నదని చెప్పారు. అనంతరం వాటిని దేశవ్యాప్తంగా అవసరమైన నగరాలకు తీసుకెళ్లడంలో రైల్వే సిబ్బంది శ్రమిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మహిళా లోకో పైలెట్ శిరీషతో మాట్లాడారు. ఆమె అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. కరోనా మహమ్మారి లాంటి సంక్షోభాలు వందేళ్లకోసారి వస్తుంటాయని, అలాంటి సంక్షోభాలను ఎదుర్కోవడం కష్టతరమవుతుందని ప్రధాని అభిప్రాయపడ్డారు. అయినప్పటికీ దేశ ప్రజలు కరోనా మహమ్మారిని సమర్థంగా ఎదుర్కొంటున్నారని ప్రధాని చెప్పారు. ఇదివరకు ఎప్పుడూ తెలియని సంక్షోభాన్ని ఎదుర్కోవడంలో ప్రజలు వెన్ను చూపడంలేదన్నారు. దేశవ్యాప్తంగా కరోనా వైరస్ నిర్ధారణ పరీక్షల్లో పాల్గొంటున్న ల్యాబ్ టెక్నీషియన్లను కూడా ప్రధాని ప్రశంసించారు. దేశవ్యాప్తంగా రోజూ 20 లక్షలకుపైగా కరోనా టెస్టులు చేస్తున్నారని, ఇందులో ల్యాబ్ టెక్నీషియన్‌ల పాత్ర కీలకమని ప్రధాని వ్యాఖ్యానించారు.

## హామీలను తూచ తప్పకుండా నెరవేరుస్తున్నాం:జగన్



అమరావతి,మే 30, ప్రజాపాలన ప్రతినిధి: దేవుని దయ, ప్రజల దీవెనలతో ఈ రెండేళ్ల కాలంలో మేనిఫెస్టోలో చెప్పిన ప్రతి మాటను, ప్రజలకు ఇచ్చిన హామీలను తూచ తప్పకుండా నెరవేరుస్తూ వచ్చామని? ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ట్వీట్ చేశారు. "ప్రజలకు నేరుగా రూ.95,528 కోట్లు.. ఇతర పథకాల ద్వారా మరో రూ.36,197 కోట్లు .. మొత్తంగా రూ.1.31 లక్షల కోట్లు అందించగలిగాం.ఏ కష్టం వచ్చినా ప్రభుత్వం అండగా ఉంటుందన్న భరోసా ఇవ్వగలిగాం. ఇంకా మంచి చేయడానికి మీ బిడ్డగా, మీ ముఖ్యమంత్రిగా, మీ కుటుంబ సభ్యుడిగా మరింత తాపత్రయ పడతాను. మీరు ఇచ్చిన ఈ అధికారంతో అనుక్షణం.. ప్రజాశ్రేయస్సు, రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా పరిపాలన అందిస్తానని మరోసారి స్పష్టం చేస్తున్నానని" సీఎం వైఎస్ జగన్ ట్విట్టర్‌లో పేర్కొన్నారు.ఏ కష్టం వచ్చినా ప్రభుత్వం అండగా ఉంటుందన్న భరోసా ఇవ్వగలిగాం. ఇంకా మంచి చేయడానికి మీ బిడ్డగా, మీ ముఖ్యమంత్రిగా, మీ కుటుంబ సభ్యుడిగా మరింత తాపత్రయ పడతాను. మీరిచ్చిన ఈ అధికారంతో అనుక్షణం ప్రజాశ్రేయస్సు, రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా పరిపాలన అందిస్తానని మరోసారి స్పష్టం చేస్తున్నాను.

## జూన్ 30 వరకు పాఠశాలలకు వేసవి సెలవులు పొడిగింపు




అమరావతి,మే 30, ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు సెలవులను పొడిగిస్తున్నట్లు ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే కరోనా సెకండ్ వేవ్ దృష్ట్యా విద్యార్థులకు పరీక్షలు నిర్వహించకుండానే జూన్ 30 వరకు మరోమారు సెలవులను పొడిగించింది. ఇక జూన్ 30 తర్వాత అప్పటి పరిస్థితిని బట్టి తదుపరి నిర్ణయం తీసుకోన్నుట్లు తెలుస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలో కేసుల కట్టడి కోసం లాక్‌డౌన్ విధించి ఆంక్షలను అమలు చేస్తున్న సంగతి తెలిసిందే.

## ఆనందయ్య నిర్బంధం తగదు: సీపీఐ నారాయణ



తిరుపతి,మే 30, ప్రజాపాలన ప్రతినిధి: సురక్షిత ప్రాంతం పేరుతో నెల్లూరు జిల్లా కృష్ణపట్నంలోని బ్లాని గి ఆనందయ్యను నిర్బంధించడం తగదని సీపీఐ నేత నారాయణ అన్నారు. ఆదివారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ వైఫల్యం వల్లే కొవిడ్ మరణాలు సంభవిస్తున్నాయని విమర్శించారు. కొవిడ్‌తో చనిపోయిన వారి కుటుంబాలకు రూ.10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ ఆస్పత్రుల కోసమే ఆనందయ్యను దాచారన్నారు. కార్పొరేట్ వ్యవస్థకు వైసీపీ మంత్రులు బానిసలుగా ఉన్నారని, ఆనందయ్య మందుకు అనుమతి రాదని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆనందయ్యను స్వేచ్ఛగా మాట్లాడనివ్వాలన్నారు. ఆనందయ్యకు విముక్తి కల్పించాలని పిటిషన్ వేస్తామని నారాయణ స్పష్టం చేశారు.

## బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు పెద్దపీట: మోపిదేవి



అమరావతి: కరోనా వంటి విపత్తు సమయంలోనూ సీఎం జగన్?మోహన్?రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని మంత్రి మోపిదేవి వెంకట రమణ అన్నారు. గత టీడీపీ ప్రభుత్వ పాలనలో గాడితప్పిన ఆర్థిక వ్యవస్థను దారిలోకి తెచ్చేందుకు సీఎం జగన్? గొప్ప నిర్ణయాలు తీసుకున్నారని స్పష్టం కొనియాడారు. అదే విధంగా.. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు సీఎం పెద్దపీట వేశారని మోపిదేవి పేర్కొన్నారు.మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ఆసరా, చేయూత, అమ్మఒడి వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారని అన్నారు. అన్ని రకాల సామాజిక వర్గాలు అభివృద్ధి చెందాలనే ధృడ సంకల్పంతో ముఖ్యమంత్రి సుపరిపాలనను అందిస్తున్నారని మోపిదేవి అన్నారు.

## రుతు పవనాలు వచ్చేస్తున్నాయ్



హైదరాబాద్,మే 30, ప్రజాపాలన ప్రతినిధి: నైరుతి రుతుపవనాలు వేగంగా వచ్చేస్తున్నాయి. జూన్ 3న కేరళ తీరాన్ని తాకనున్నట్టు వాతావారణ శాఖ తెలిపింది. సాధారణంగా జూన్ మొదటి వారంలో నైరుతి రుతు పవనాలు కేరళ తీరాన్ని చేరుకుంటాయి. అయితే ఈసారి మే 31న కేరళకు రుతుపవనాలు వస్తాయని వాతవరణ శాఖ మొదట అంచనా వేసింది. ప్రస్తుతం జూన్ 3న కేరళను తాకుతాయని చెబుతోంది.

**తొలకరి చినుకులు**

జూన్ మొదటి వారానికి కర్నాటక, గోవా తీరాలకు నైరుతి రుతు పవనాలు చేరుకుంటాయని వాతావరణ శాఖ చెబుతోంది. రుతు పవనాల ఆగమనంతో కేరళ, మహే, కర్నాటకలో పిడుగులతో కూడిన వర్షాలు కురుస్తాయంటోంది వాతావరణ శాఖ.

**మండుతున్న ఎండలు**

గత వారం రోజులుగా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండిపోతున్నాయి. సూర్యుడు భగ్గుమంటున్నాడు. మరో వారం పది రోజుల్లో రుతు పవనాలు తెలుగు రాష్ట్రాలకు చేరుకోనున్నాయి. దీంతో ఎండల తీవ్రత తగ్గనుంది. ఇటీవల వచ్చిన టౌటే, యాస్ తుపానుల కారణంగా రుతుపవనాల రాకలో ఏదైనా జాప్యం జరుగుతుందేమమో అనే ఆందోళన రైతుల్లో నెలకొని ఉండేది. కానీ రుతుపవనాలు సకాలంలో వస్తున్నట్టు వాతావరణ శాఖ ప్రకటించడంతో రైతన్నలు వ్యవసాయ పనుల్లో నిమగ్నమవుతున్నారు.





## ఆశ్రమంలో ఘనంగా జి.ఆంజనేయులు 5వ వర్ధంతి వేడుకలు

రాజుపాలెం, మే 30, ప్రజాపాలన ప్రతినిధి: తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,నెమలిపురి గ్రామ మాజీ సర్పంచ్, ఎంపిటిసి వర్యులు శ్రీ స్వర్గీయ గంగవరపు ఆంజనేయులు 8వ వర్ధింతి కొండమోడు గ్రామంలో నడుస్తున్నాన డా"బి.ఆర్.అంబేద్కర్ అనాధ పిల్లల మరియు వృదుల సంరక్షణ కేంద్రంలో ఆయన చిన్న కుమారుడు గంగవరపు తిరుమల శివారాంప్రసాద్ శనివారం ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం సాయంత్ర గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహం దగ్గర గంగవరపు భాస్కరరావు అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ గరికపాటి శంకరరావు ఆంజనేయులు కుమారులు ,రామలక్ష్మణరావు, భాస్కరర, మనవలు శ్రీదివ్య చరణ్,వీరేశ్వర్, సతీష్,తరుణ్ మరియు శనగపూల వెంకయ్య పాల్గొన్నారు.

## జగన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి రెండేళ్లు పూర్తైన సందర్భంగా కేక్ కటింగ్

**వైఎస్ఆర్సిపి బాపట్ల పట్టణ అధ్యక్షుడు నరాలశెట్టి.ప్రకాష్ రావు**



బాపట్ల, మే 30, ప్రజాపాలన ప్రతినిధి: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి ఈ రోజుకు రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కోవిడ్ నిబంధనలు పాటిస్తు వైఎస్ఆర్సిపి బాపట్ల పట్టణ అధ్యక్షుడు నరాలశెట్టి.ప్రకాష్ రావు ఆధ్వర్యంలో బాపట్ల రథం బజార్ యాక్సిస్ బ్యాంక్ వద్ద వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసి కేక్ కటింగ్ చేసిన ఆంధ్ర రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి మరియు బాపట్ల శాసన సభ్యులు కోన.రఘుపతిఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షుడు నరాలశెట్టి.ప్రకాష్ రావు మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి గా బాధ్యతలు చేపట్టి రెండేళ్లు పూర్తైన సందర్భంగా మా ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రివర్యులు కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అన్నారు తదుపరి ఒక పండగా వాతావరణం తలపించే విధంగా కేక్ కట్ చేసి ఆనందడోలికల్లో తెలియడరు ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలిజేశారు ఈ కార్యక్రమంలో లో మాజీ శాసనసభ్యులు మంతెన.అనంత వర్మ రాజు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## సిఎంగా జగన్ బాధ్యతలు చేపట్టి 2సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వేడుకలు



రాజుపాలెం,మే 30, ప్రజాపాలన ప్రతినిధి: శ్రీ వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు ప్రమాణస్వీకారం చేసి నేటితో రెండు సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా రాజుపాలెం లో మండల కన్వీనర్ వేపూరి శ్రీనివాసరావు అధ్యక్షతన, నరసరావుపేట పార్లమెంట్ గడప గడప ఇంచార్జ్ బాసు లింగారెడ్డి, మర్రి సుబ్బారెడ్డి, జడ్పిటిసి అభ్యర్థి దొంతి రెడ్డి సునీత శ్రీనివాస్ రెడ్డి, వడ్డెర కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ బత్తుల రామస్వామి, ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల లోనే ఇచ్చిన హామీల లో 95% పూర్తి చేశారని, మిగిలిన 5% (ప్రాజెక్టులు) రాబోయే మూడేళ్లలో పూర్తి చేసి ఇచ్చిన హామీలన్నీ నిలబెట్టుకుంటారని తెలిపారు, దేశంలో ఎక్కడా లేని విధంగా వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజలకు నేరుగా సంక్షేమ ఫలాలు అందేవిధంగా చేసిన ముఖ్యమంత్రి ఒక వైయస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని తెలిపారూ, ఈ కార్యక్రమంలో రాజుపాలెం సర్పంచ్ పులిబండ్ల అశోక్, తోట లక్ష్మీనారాయణ, అంబటి బ్రహ్మయ్య, ఎస్ కే జానీ, బండి కోటినాగిరెడ్డి, 16 గ్రామ పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

## వైకాపా కార్యాలయంలో వేడుకలు



సత్తనపల్లి,వే 30, ప్రజాపాలన ప్రతినిధి: రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వైకా పా కార్యాలయం లో ఆనందోత్సవ వేడుకలు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేసి నేటి తో రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం ఉదయం సత్తెనపల్లి పట్టణ వైకాపా కార్యాలయంలో జెండా వందనం చేసి, కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిధులుగా సత్తెనపల్లి శాసన సభ్యులు లిశ్రీ అంబటి రాంబాబులి గారు, పార్లమెంట్ సభ్యులు లిశ్రీ లావు శ్రీ కృష్ణ దేవరాయలులి , శాసన మండలి సభ్యులు లిశ్రీ డొక్కా మాణిక్య వరప్రసాద్లి, రాష్ట్ర కార్యదర్శి లిశ్రీ నిమ్మకాయల రాజా నారాయణలి , సత్తెనపల్లి పట్టణం మరియు రూరల్ మండలాలకు చెందిన సీనియర్ నాయకులు, కార్యకర్తలు , అభిమానులు పాల్గొన్నారు.

# ఈ రోజే మెడికల్ కాలేజీ శంకుస్థాపన

- డెల్టా వాసుల చిరకాల కలలకు కార్యరూపం
- కోన రఘుపతి కష్టానికి ప్రతిఫలం
- అంగరంగ వైభవంగా బాపట్ల మెడికల్ కళాశాల శంకుస్థాపన
- 19 ఏళ్ల ఈ సుదీర్ఘ రాజకీయ యాత్రలో ఈ రోజు ఎంతో ఆనందాన్ని తృప్తినిచ్చింది





బాపట్ల, మే 30, ప్రజాపాలన ప్రతినిధి: డిప్యూటీ కోన రఘుపతి నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం ఉదయం 10 గంటలకు మెడికల్ కాలేజ్ శంకుస్థాపన జరుగుతుందని ఇది ఒక పండుగలాగా జరుపుకో వాల్సిన కార్యక్రమం కానీ కోవిడ్ కారణంగా వందమంది లోపే కోవిడ్ నిబంధనలతో శంకుస్థాపన జరుగుతుందని డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి అన్నారు. సిటీ కేబుల్ ద్వారా లైవ్ సమాచారం ఇవ్వడానికి ప్రయత్నిస్తామని తెలియజేశారు. దయచేసి ఎవరు కూడా పిలవలేదని ఎవరు బాధ పడద్దు అని ఇప్పుడు కరోన తగ్గుముఖం పడుతుందని ఇంకొంచెం అందరం శ్రద్ధగా ఉండాలని అన్నారు. ఆ రోజుల్లో కోన ప్రభాకరరావు బాపట్ల ఎడ్యుకేషన్ సెంటర్ గా తీర్చిదిద్దాలని ఆయన ఆలోచన 1962లో బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ రూపంలో ఆ రోజున మొదలైనటువంటి ఆ ప్రయాణం 1981లో బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ తెచ్చుకోవడం ద్వారా చాలావరకు ఆయన అనుకున్నది సాధించగలిగరని అన్నారు. ముప్పలనేని శేషగిరిరావు చేసినటువంటి కృషి వల్ల బాపట్ల కి ఒక విద్యా కేంద్రంగా ఏర్పాటు అవడం వల్ల ఈ రోజున అనేక విద్యా కేంద్రాలు ఏర్పడ్డాయని తెలిపారు. అలాగే ఈ రోజు వీటన్నిటికి ఒక తలమానికంగా ఒక మెడికల్ కాలేజీ రావడం మన అందరి అదృష్టం అని అన్నారు. ఆ రోజుల్లో మెడికల్ కాలేజీ రావడానికి కోన ప్రభాకరరావు గాని ముప్పలనేని శేషగిరిరావు గాని ఎంతో కృషి చేశారని ఈ రోజున నా చేతుల మీదుగా మెడికల్ కాలేజీ రావడం 500 పడకల హాస్పటల్ రావడం నాకెంతో తృప్తినిచ్చింది అని అన్నారు. 19 ఏళ్ల ఈ సుదీర్ఘ రాజకీయ యాత్రలో ఈ రోజు ఎంతో ఆనందాన్ని తృప్తిని ఇచ్చిందని తెలిపారు. కోన ప్రభాకరరావు ఆశీస్సులు ఎంతోమంది కోరిక ఈరోజు బాపట్లలో ఒక మంచి మెడికల్ హబ్ గా మారుతుందని అన్నారు. జిల్లా కేంద్రంగా ఏర్పడే ఎటువంటి క్రమంలో ఒక పెద్ద హాస్పటల్ ఇక్కడికి రావడం అలాగే ఇన్వెస్ట్మెంట్స్ విద్యతో పాటు వైద్య కేంద్రం గా రాబోయే అటువంటి రోజుల్లో విర జిల్లు తుంద ని రబోయేటటువంటి తరాలకి ఒక చక్కటి బాపట్లను అందించిన సంతృప్తి మనకి మిగులుతుందని డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి తెలియజేసారు.ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు నరాలశెట్టి ప్రకాష్ రావు పాల్గొన్నారు.

## స్టేట్ ఐ వి ఎఫ్ యూత్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం



నరసరావుపేట,వే 30, ప్రజాపాలన ప్రతినిధి: గుంటూరు జిల్లా మాచవరం మండలంలోని తోటి ఆర్యవైశ్యుని ఆరోగ్య ఖర్చుల నిమిత్తం 1,10,000 ఆర్థికసాయం ఐ వి ఎఫ్ ఆధ్వర్యంలో అందజేశారు. గురజాల నియోజకవర్గం మాచవరం గ్రామానికి చెందిన తెల్లాకుల కోటేశ్వరరావు (చక్రాల కోటి) అనే వ్యక్తికి మెదడులో రక్తం గడ్డ కట్టి పక్షవాతంతో ఇబ్బంది పడుతున్నారని, మాచవరం ఐ వి ఎఫ్ అధ్యక్షుడు హారదీప్ విషయం తెలియజేయగా అతని వైద్య ఖర్చుల నిమిత్తం ఐ వి ఎఫ్ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు అత్తులూరి సుబ్బారావు తమ సభ్యుల ద్వారా 50,000/- దాచ్చేపల్లి ఆర్యవైశ్య సంఘ నాయకుడు మాశెట్టి బుజ్జి తమ స్నేహితుల ద్వారా 60,000/- మొత్తం కలిపి 1,10,000/- ఆర్థిక సహాయం అందించడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో బీద మధ్యతరగతి ఆర్యవైశ్య కుటుంబాలకు ఏదైనా అనుకోని ఇబ్బందులు వస్తే వారికి, %అజట% స్టేట్ యూత్ సాధ్యమైనంత వరకు అండగా నిలుస్తోందని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు స్టేట్ ఐ వి ఎఫ్ విభాగం ఆధ్వర్యంలో నా స్నేహితులు, %అజట% సబ్యుల సహకారంతోబీద మధ్యతరగతి ఆర్యవైశ్యులకి ఆరోగ్య ఖర్చుల నిమిత్తం 11 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగిందని తెలిపారు.గుంటూరు జిల్లాలో కోవిడ్ సోకిన బీద మధ్యతరగతి ఆర్యవైశ్యులకి ఉచిత ఆక్సిజన్ సిలెండర్స్ స్టేట్ ఐ వి ఎఫ్ అందిస్తున్నాం. రాష్ట్ర పెద్దల దీవెనలతోమరింత మంది బీద మధ్యతరగతి ఆర్యవైశ్యులకి సేవా సహాయ కార్యక్రమాలు చేపడతామని తెలియచేస్తూనము ఇఅత్తులూరి సుబ్బారావు,అధ్యక్షుడు ,ఇంటర్నేషనల్ వైశ్ ఫెడరేషన్ యువజన విభాగం (ఆంధ్రప్రదేశ్),(9849234160) తెలిపారు.

## మోడీ అంటే దేశానికి భరోసా భద్రత

**దేశానికి భద్రత భరోసా ప్రధాని నరేంద్ర మోడీ సేవా హి సంఘటన్**

**మాజీ భాజపా ఎస్సీ మోర్చా రాష్ట్ర యువ కార్యదర్శి కొర్రపాటి సురేష్**



గుంటూరు, వే 30, ప్రజాపాలన ప్రతినిధి: :బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు పిలుపు మేరకు పెదకాకాని దర్గా కాలనీలో సేవా హి సంఘటన్ కార్యక్రమం సందర్భంగా బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర యువ కార్యదర్శి కొర్రపాటి సురేష్ 200 డబుల్ లేయర్ మాస్కుల పంపిణీ చేశారు. పేదలు రోజూ మాస్కులు కొనాలంటే కష్టమని అటువంటి నేపథ్యంలో అదే మాస్కులు పదే పదే వాడటం వలన ఇన్ ఫెక్షన్ లు వచ్చే ప్రమాదముందని ఉతికిన మాస్కులను ధరించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సంధర్భంగా కొర్రపాటి మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చి నేటితో మోడి విజయవంతమైన రెండేళ్ళ పాలన సంధర్భంగా దేశ వ్యాప్తంగా బిజెపి కార్యకర్తలు అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. కరోనా మహమ్మారి ఎదుర్కొనేందుకు మోడీ అహర్నిశలు శ్రమిస్తున్నారని దేశ



వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో యుద్ధ ప్రాతి పదికిన ఆక్సిజన్ ప్లాంట్ల స్థాపన మరియు వెంటిలేటర్ల పంపిణీలు చేస్తున్నారని ప్రపంచ దేశాలు భారత్ కి అండగా నిలిచేందుకు అది కేవలం నరేంద్ర మోడీ కృషేనని.మోడీ అంటే దేశానికి భద్రత భరోసా అని ప్రజలు ధైర్యంగా ఉండాలన్నారు.కార్యక్రమంలో మండల బిజెపి ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పంబా నాగరాజు,మండల పాస్టర్ల ఫెలోషిప్ ఫౌండర్ సంకూరు కోటేశ్వరరావు,మాలమహానాడు విద్యార్థి నాయకులు స్థానిక గిరిజన నాయకులు పాల్గొన్నారు.

## అన్నార్తులకు ఆహారం అందించటమే లక్ష్యం గా సేవ హి సంఘటన్




నరసరావుపేట,మే 30, ప్రజాపాలన ప్రతినిధి: అన్నార్తులకు ఆహారం అంది0చటమే లక్ష్యంగా 'సేవా హి సంఘటన్' అని నరసరావుపేట బిజెపి పట్టణ అధ్యక్షుడు రంగిశెట్టి రామకృష్ణ అన్నారు. భారత ప్రధాని శ్రీ నరేంద్రమోదీ ప్రధానిగా రెండవసారి బాధ్యతలు చేపట్టి రెండు సంవత్సరాలు మరియు వరుసగా ఏడు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఈ లాక్డౌన్ సమయంలో ప్రతి పేదవానికి ఆహారం అందించాలన్న లక్ష్యంతో నేడు బీజేపీ జాతీయ అధ్యక్షులు జె పి నడ్డా ఆదేశాల మేరకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు పిలుపుమేరకు నేడు నరసరావుపేట పట్టణంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు శ్రీ రంగిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో సేవా హి సంఘటన్' లో భాగంగా పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో వృద్ధులకు, యాచకులకు,అన్నార్తులకు ఆహారం అందించటం జరిగినది. ఈ 'సేవా హి సంఘటన్'లో పట్టణ ఉపాధ్యక్షుడు తవ్వా మల్లికార్జున్,బీజేపీ మైనార్టీ మోర్చా పట్టణ అధ్యక్షుడు బీజేపీ బాషా,పట్టణ కార్యదర్శి శిఖినం అనిల్ ప్రభుదాస్,నూతక్కి బ్రహ్మయ్య,సత్తెనపల్లి శ్రీనివాస్,యువమోర్చా దారా గుప్తా,లింగాల బాలు,ప్రవీణ్,లింగాల రూత్ బాబు మరియు పట్టణ ప్రధాన కార్యదర్శి తాడువాయి సతీష్ పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రాజన్న రాజ్యం

కనిగిరి, మే 30(ప్రజాపాలన ప్రతినిధి ):రాష్ట్రంలో నేడు రాజన్న పాలన జరుగుతుందని గుడిపాటిపల్లి సర్పంచి కటికల రిబ్కా వెంకటరత్నం చెప్పారు. జంగన్మోహన్ రెడ్డి సారధ్యంలోని వైయస్సార్ పార్టీ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చి రెండేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో ప్రకాశం జిల్లా వెలిగండ్ల మండలం గుడిపాటి పల్లి గ్రామపంచాయతీలోని అంగన్వాడీ కేంద్రంలో నేడువైయస్సార్సిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నేటికి రెండు సంవత్సరాలు కార్యక్రమం నిర్వహించారు. గుడిపాటి పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ఆధ్వర్యంలో 14 మంది గర్భిణీ మహిళలకు పాలు, గుడ్లు పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ వెంకటరత్నం మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్రెడ్డి ప్రజా పాలన చేస్తున్నారని ప్రజలకు ఇచ్చిన హామీల లో 95 శాతం మొదటి సంవత్సరంలో పూర్తి చేసిన ఏకైక ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అని, అదేవిధంగా వెనుకబడిన ప్రాంతం కనిగిరి నియోజకవర్గం కాగా నియోజకవర్గ ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ కనిగిరి నియోజకవర్గానికి కావలసిన ప్రతి ఒక్కటి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వద్దనుండి సుమారు కొన్ని వందల కోట్ల ప్రాజెక్టులను కనిగిరి నియోజక వర్గానికి తీసుకువచ్చిన ఘనత ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ గారికి దక్కుతుందని అన్నారు. మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించి వారికీ ప్రాధాన్యత ఇచ్చిన ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా సీనియర్ నాయకులు కాకర్ల వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ అభ్యర్థి పాప బత్తిని నాగేశ్వరరావు చెన్నకిష్టయ్య, మాజీ సర్పంచ్ ముసలయ్య, వెంకటేశ్వర్లు, చిట్టెం నరసింహారెడ్డి, వెన్న తిరుపతిరెడ్డి, గుంటక రమణారెడ్డి, గుండయ్య, వార్డు సభ్యులు కాకర్ల మోషే, కటికల అశోక్, అంగన్వాడీ వర్కర్లు, ఆశావర్కర్లు గర్భిణీ స్త్రీలు మరియు వైసీపీ గ్రామ నాయకులు పాల్గొన్నారు



# అన్ని వర్గాల ప్రజల ఆశీస్సులతో ఏర్పడిన పార్టీ వైయస్సార్ కాంగ్రెస్:ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి







నరసరావుపేట,మే 30, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్ర లో అన్ని వర్గాల ప్రజలను సంతృప్తి పరిచామని నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. వైయస్సార్ ప్రభుత్వం నేటికి రెండు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ప్రకాష్ నగర్ పార్టీ కార్యాలయంలో ఆదివారం విజయోత్సవ వేడుకలు నిర్వహించారు.లినరసరావుపేట నియోజకవర్గ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 32,277 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించి సరికొత్త రికార్డ్ సృష్టించిన ఎమ్మెల్యే డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి. వైస్సార్సీపీ జెండా ఆవిష్కరించి ,కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే గోపిరెడ్డి. వైస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు,సర్పంచ్ లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి వారితో సంభాసించిన ఎమ్మెల్యే డా.గోపిరెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గారు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వచ్చిన రెండేళ్ల లోనే 94% మేర నెరవేర్చిన ఘనత వైస్సార్సీపీ దే, దేశ చరిత్రలో మరే పార్టీ ఇంతవరకు ఈ విధంగా చేయలేదని అన్నారు. 134 హామీలు ఇస్తే ఇప్పటికే 122 హామీలను పూర్తి చేయటం జరిగిందని,సంక్షేమానికి పెద్దపీట వేసి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో 95 వేల కోట్లు జమ చేసిన ఘనత వై యెస్ జగన్మోహన్ రెడ్డి దేనని అన్నారు.కుల,మత, ప్రాంత, వర్గాలకు అతీతంగా అన్ని వర్గాలవారి ఆశీర్వాదం తో ఏర్పడింది వైస్సార్సీపీ ప్రభుత్వం అని,నేరుగా కాకుండా ఆరోగ్య శ్రీ, ఇళ్ళ పట్టాల పంపిణీ ,గోరుముద్ద వంటి పథకాల ద్వారా దాదాపు 35 వేల కోట్ల రూపాయలు అందించటం జరిగిందని,రాష్ట్ర వ్యాప్తంగా 30 లక్షల ఇళ్ల పట్టాలు పంపిణీ చేసి చరిత్ర సృష్టించారు. నరసరావుపేట నియోజకవర్గంలో 20,274 ఇళ్ల పట్టాలు పంపిణీ చేశామని తెలిపారు. విద్య,వైద్యానికి ప్రాధాన్యత నిస్తూ నాడు-నేడు,విద్యాదీవెన,వసతి దీవెన,అమ్మవడి ,గోరుముద్ద, సిలబస్ ,ఇంగ్లీష్ మీడియం వంటి పథకాలతో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చారని తెలిపారు. రైతులకి వివిధ పథకాల ద్వారా 87 వేల కోట్లు,మహిళలకు 86 వేల కోట్లు నేరుగా ఈ రెండేళ్లలో అందించామని,ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ లకు 50% రిసర్వేషన్ లు కల్పించామని,బీసీ లకు 54 కార్పొరేషన్ లు ఏర్పాటు చేసి చైర్మన్ పదవులు, డైరెక్టర్ పదవులు ఇచ్చామని తెలిపారు. అన్ని వర్గాల వారిని సంతృప్తి పరుస్తూ, ఈ కరోనా క్లిష్ట పరిస్థితుల్లో అందరిని కంటికి రెప్పలా కాపాడుకుంటూ వస్తున్నాం. ఎప్పటికప్పుడు పరిస్థితి పర్యవేక్షిస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు ఎక్కడ ఆగకుండా ప్రజలకు అండగా నిలిచామని అన్నారు. కరోనా సమయంలో ప్రభుత్వ వైద్యశాలల్లో సుమారు 9000 ఉద్యోగాలు భర్తీ చేశామని, కరోనా వలన తల్లిదండ్రులు చనిపోతే 10 లక్షలు అందించే బృహత్తర కార్యక్రమం రూపకల్పన చేసి వారికి అండగా నిలిచాం. నేడు ఇదే పథకాన్ని కేంద్ర ప్రభుత్వం మోడల్ గా తీసుకుని అమలు చేసే దిశగా అడుగులు వేస్తోందని,ప్రజలు,నాయకులు, కార్యకర్తలు ఆశిషులు వైస్సార్సీపీ పై ఎల్లప్పుడూ ఇదే విధంగా ఉండాలని ఆశిస్తూ మున్ముందు మరిన్ని అఖండ విజయాలు అందుకోవాలని ఆశిస్తూ వున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మండుతున్న ఎండలు..అల్లాడుతున్న ప్రజలు



బెల్లంకొండ: మే 30, ప్రజాపాలన ప్రతినిధి: మూడు రోజుల నుంచి పెరుగుతున్న ఉష్ణోగ్రతల తో ప్రజలు అల్లాడుతున్నారు ఉక్కపోత వడగాల్పుల తో వృద్ధులు చిన్నారులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు ఇటీవల ఎస్ తుఫాను ప్రభావంతో మండలంలోని అక్కడక్కడ వర్షాలు పడినప్పటికీ మరోవైపు వడగాల్పులు వియడంతో ఆందోళన రేపుతుంది వాతావరణ పరిస్థితులు విభిన్నంగా ఉన్నాయి 24 గంటల్లో 37 డిగ్రీల నుండి 41 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నట్లు స్టేట్ డెవలప్మెంట్ ప్లానింగ్ సొసైటీ వెబ్ సైట్ సమాచారం వెల్లడిస్తుంది ఉదయం 10 గంటల నుండి 6 గంటల వరకు ఉక్కపోత వడగాలుల కు ప్రజలు బెంబేలెత్తుతున్నారు కేసులతో ప్రజలు ఆందోళన చెందుతుంటే ఈ ఎండ తీవ్రత అల్లాడిస్తుంది కర్ఫ్యూ నిబంధనాలు ఉన్నప్పటికీ కరోనా కేసులు ఇప్పుడిప్పుడే తగ్గుముఖం పడుతున్నాయి వడగాలుల వల్ల రోగులు మరి అంత ఇబ్బంది గురవుతున్నారు ఫ్యాన్లు కూలర్ లో నుంచి వేడి గాలులు రావటంతో కరో నా రోగులకు ఆ సౌకర్యంగా ఉంటుందని వారు తెలుపుతున్నారు కర్ఫ్యూ సడలింపు ఆ సమయంలో లో వడగాలుల కారణంగా ఎక్కువమంది ప్రజలు బయటికి రావడం లేదు చిరు వ్యాపారస్తులు సైతం ఎక్కువసేపు దుకాణాల ను నిర్వహించలేక పోతున్నారు వచ్చే నెలలో ఒకటి లేదా రెండు వారాలు ఇదే పరిస్థితి ఉండవచ్చును ఇప్పుడు కరోనాకు వడగాలులు తోడైతే పరిస్థితి ఏమిటన్న దానిపై ఆందోళన నెలకొంది లాక్ డౌన్ వల్ల చాలామంది ఇంటికి పరిమితం అవ్వగా వడగాల్పుల తో విద్యుత్ వినియోగం పెరుగుతోంది ఇళ్లల్లో నిత్యం ఏసీలు కూలర్లు ఫ్యాన్లు వినియోగించు కుంటారు మే నెలలో కరెంటు బిల్లులు షాక్ ఇచ్చే అవకాశం ఉంది

## జగనన్న పాలనలతో రాష్ట్రం సుభిక్షం:బాపట్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ లీలా శ్రీనివాసరెడ్డి



పిట్టలవానిపాలెం,మే 30, ప్రజాపాలన ప్రతినిధి: జగనన్న పాలనతో రాష్ట్రం సుభిక్షంగా ఉందని బాపట్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ లీలా శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసి రెండు సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తయిన సందర్భంగా ఆదివారం పిట్టలవానిపాలెం మండల కేంద్రంలోని వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న రాష్ట్రంలో అడుగిడినప్పటి నుంచి ప్రజలకు పాలన చేరువ చేసేందుకు అనేక పథకాలు రూపొందించారన్నారు. ప్రతి అవ్వ%--%తాతకు పెన్షన్ ప్రతి నెల 1వతేది ఉదయంకల్లా అదేవిధంగా వలంటీర్ల వ్యవస్థను రూపొందించి అందిస్తున్నారన్నారు. గ్రామ సచివాలయం వ్యవస్థ, వలంటీర్లతో పాలనను ప్రజల చెంతకు చేర్చారన్నారు. ప్రతి పేద వానికి కార్పోరేట్ స్థాయిలో వైద్యం అందించేందుకు ఆరోగ్యశ్రీని విజయవంతంగా నడుపుతున్నారన్నారు. కోవిడ్‌ను సైతం ఆరోగ్యశ్రీలో చేర్చటం ఆయన ఉదారత భావంకు నిదర్శనమన్నారు. వీధి వ్యాపారులకు, మహిళలను ప్రోత్సహించేందుకు చేయూత పథకాన్ని ప్రవేశపెట్టి ఆర్థికంగా ఆదుకుంటున్నారన్నారు. రైతులు సుభిక్షంగా ఉండేందుకు ప్రతి సంవత్సరం రైతు భరోసా ద్వారా ఆదుకుంటున్నారని చెప్పారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు నాడు%--%నేడు కార్యక్రమాలు నిర్వహించటం, విద్యార్థుల ఆలన పాలన చూసేందుకు అమ్మ ఒడి కార్యక్రమం, పుస్తకాలు అందజేత, ఉచిత భోజన, వసతి కల్పించటం తదితర పథకాల ద్వారా ప్రజలకు మరింత చేరువయ్యారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ లు మాధవరావు, వెంకటేశ్వరరెడ్డి,గంగరాజు, జడ్పీటీసీ అభ్యర్థి గోవతోటి విజయ్, వైస్సార్సీపీ నాయకులు సుబ్బారావు, సురేష్, ప్రసన్న,సీతయ్య, దేవేంద్రరాజు, రామరాజు, ధనుంజయ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

## సిఐటియు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

వేటపాలెం, మే 30, ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోని కొత్తపేట పంచాయతీ కార్యాలయం వద్ద సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎం వసంతరావు జండా ఆవిష్కరణ నిర్వహించారు. ఆదివారం సిఐటియు ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని అయన మాట్లాడుతూ గత 50 సంవత్సరాల నుండి కార్మికుల హక్కుల కోసం నిరంతరం సిఐటియు పనిచేస్తుందన్నారు. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సిఐటియు ఎల్లప్పుడూ పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రమేష్, చంద్రమౌళి, కొత్తపేట పంచాయతీ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.



## జడ్జీ రామకృష్ణ కు సబ్ జైలు లో ప్రాణ రక్షణ కల్పించాలి



ఒంగోలు, మే 30(ప్రజాపాలన ప్రతినిధి ):అక్రమ కేసులతో నిర్బంధించిన జడ్జి రామకృష్ణకు చిత్తూరు సబ్ జైలులో ప్రాణ రక్షణ కల్పించాలని ఆదివారం ఒంగోలులోని అంబేద్కర్ గ్రంథాలయం వద్ద మాల హక్కుల పోరాట సంఘం నిరసన కార్యక్రమం జరిపింది. జిల్లా అధ్యక్షులు చావా బత్తిన రాంబాబు అధ్యక్షతనజరిగిన కార్యక్రమంలో జడ్జీ రామకృష్ణ కు బెయిల్ మంజూరు చెయ్యాలని డిమాండ్ చేశారు. జైలు లో ఆయనకు రక్షణ కల్పించాలని నిరసన వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా మాల హక్కుల పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షులు చప్పిడి రవిశంకర్ మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణతో అరెస్ట్ చేసి 4%వా% రోజుల క్రితం దేశద్రోహం కేసు నమోదు చేసి అరెస్టు చేసి పీలేరు జైలు కు పంపిన్నారన్నారు. అయితే రామకృష్ణ కి కరోన సోకడంతో ఆయనను తిరుపతి ఆసుపత్రి లో చికిత్స చేయించి చిత్తూరు సబ్ జైల్లో జ్యూడిషియల్ కస్టడీలో వుంచారన్నారు. ఆ బ్యారక్ లోనే సైకోలా వ్యవహరించే ఖైదీ ని రామకృష్ణ బ్యారక్ లో ఉంచారని ఆరోపించారు. అయితే ఆ ఖైదీ సైకో లాగా జడ్జి రామకృష్ణ పై దాడి చేసేలాగా మాట్లాడుతున్న తీరు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుట్ర దాగివుందని ఆయన ఆరోపించారు. జ్యూడిషయల్ కస్టడీలో బ్యారక్ లో ముగ్గురిని కానీ, ఒక్కరిని కానీ ఉంచాలన్న జైలు రూల్స్ కు వ్యతిరేకంగా ఇద్దరిని ఉంచడం రామకృష్ణ పై హత్య కు పథకం వేశారా? అని అనుమానం కలుగుతోందన్నారు. రామకృష్ణ ను వేరే బ్యా రక్లో ఉంచా లని డిమాండ్ చేశారు. జైలు అధికారులు, ప్రభుత్వం ఆయనకు పూర్తి రక్షణ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలోసిహెచ్ ప్రియతమ్, సి. రాంబాబు, చెల్లి బాలకృష్ణ, దాసరి శ్రీను, టి. సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## కరవాది లో నిరుపేదలకు నిత్యావసరాలు పంపిణీ

ఒంగోలు, మే 30(ప్రజాపాలన ప్రతినిధి ):కరవాది గ్రామంలో ప్రవాసభారతీయుడు బోడపాటి అనిల్ తాత బోడపాటి వెంకటప్పయ్య జ్ఞాపకార్ధం ఏషియాన్ గ్యాస్ట్రో హాస్పిటల్ ఎంట్రలాజీ, సూర్య సిరి దివ్యంగుల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామంలోని నీడ్స్ సుబ్బారావు సహకారంతో నలభైయ్ మంది నిరుపేదలకు బియ్యం, నిత్యావసర వస్తువులు ఆదివారం పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం తండ్రి గారి పేరు మీద అన్నదానం కార్యక్రమం బోడపాటి సుబ్బారావు వారి మనవళ్ళు అనిల్ (లండన్) , డాక్టర్ రాజశేఖర్ , డాక్టర్ మానస నిర్వహిస్తున్నారు. అలాగే ఈ సంవత్సరం కరోనా. వైరస్ సందర్భంగా తమ స్వంత గ్రామంలో పేద కుటుంబాలకు ట్రస్ట్ సభ్యులు కోరిన మేరకు బోడపాటి అనిల్ నిత్యావసరాలు, బియ్యం పంపిణీ కార్యక్రమ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు సిటిజెన్ ఫోరమ్ అధ్యక్షులు కొల్లా మధు, రిటైల్ మెడికల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వేమూరి సుబ్బారావు, జనవిజ్ఞాన వేదిక నాయకులు కంచర్ల వెంకటేశ్వరరావు, జెసిహెచ్ వెంకటేశ్వర్లు , ట్రస్ట్ నిర్వాహకులు సర్దార్, నేరెళ్ల శ్రీనివాస్, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మండలంలో పకడ్బందీగా కర్ఫ్యూ అమలు:చందోలు ఎస్ఐ శివయ్య

చందోలు (పిట్టలవానిపాలెం),మే 30, ప్రజాపాలన ప్రతినిధి: కోవిడ్ నియంత్రణకు ప్రభుత్వం విధించిన కర్ఫ్యూను మండలంలో పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు చందోలు ఎస్ఐ శివయ్య పేర్కొన్నారు. ఆదివారం పిట్టలవానిపాలెం మండల పరిధిలోని చందోలులో అమల్లో ఉన్న కర్ఫ్యూను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను అనుసరించి మధ్యాహ్నం 12 గంటలు దాటిన తర్వాత ప్రజలు ఎవరు బయట తిరిగి రాదని అన్నారు. కోవిడ్ నిబంధనలకు విరుద్ధంగా రోడ్లపై తిరుగుతున్న వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రజలు అనవసరంగా బైటకు రావద్దని, అత్యవసరమై తప్ప బైటకు వస్తే మాస్క్ ధరించాలని ప్రజలకు సూచించారు. ప్రతి ఒక్కరూ కొ విడ్ నిబంధనలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని అయన కోరారు. ఎస్ఐ వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.




మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)

జై భీం,

మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?

అయితే రండి, కదలి రండీ

బహుజనాభివృద్ధే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి

Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,

Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004

E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

ప్రజాపాలన

సంపాదకీయం

సోమవారం 31, మే 2021

# మలుపు తిప్పిన జర్నలిస్టు ఉద్యమం

వికసించే కాలాల్లో వీరులు పుడతారు, పోరాడతారు. కానీ ఉద్యమ కాలాలు జీవితం పొడవునా మనల్ని నడిపే దారి దీపాలుగా ఉంటాయి. తెలంగాణ జర్నలిస్టులకు సంబంధించి ప్రత్యేక తెలంగాణ అస్తిత్వ పోరాటంలో ఒక వేదికగా ఏర్పడి పోరాడడమే చైతన్య సందర్భం, వెలిగిన సందర్భం. అది తెలంగాణ జర్నలిస్టులను మలిచిన దారిదీపం. ఒక అస్తిత్వపోరాటంలో మమేకమై ప్రత్యక్షంగా పరోక్షంగా తీవ్ర ప్రభావం వేసి తెలంగాణ ఉద్యమానికి కలాలను ఆయుధాలుగా చేసుకొని పోరాడిన 'తెలంగాణ జర్నలిస్టు ఫోరం' ఏర్పడి రెండు దశాబ్దాలు. ఇరవై ఏళ్ల క్రితం, 31-మే నాడు ప్రెస్‌క్లబ్‌లో వందలాది జర్నలిస్టులతో, తెలంగాణ ప్రముఖ నాయకులతో ఆ సభ జరిగి ఇరవై ఏళ్లు. అప్పటిదాకా ఉన్న జర్నలిస్ట ఉద్యమాల స్వరూప స్వభావాలను మార్చివేసిన ఉద్యమం ప్రారంభమైన రోజు అది. టీజేఎఫ్ అనే చిరునామాకు పుట్టిన రోజు. జర్నలిస్టుల రాజకీయ అవగాహనల్లో, ఉద్యమ కార్యాచరణలో, ఆర్థిక డిమాండ్ల స్థానంలో జాతి విముక్తి డిమాండ్‌ను ముందుకు తెచ్చిన ఉద్యమం అది. ఆ రోజును తలచుకోవడమే కాదు, ఆ స్పృహను, అవగాహనను, పదును పెట్టుకొని ఊరేగాల్సిన సందర్భం ఇది. తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టు అనే చైతన్యాన్నిచ్చింది తెలంగాణ జర్నలిస్టు ఫోరమ్. అదేమంత సులభంగా ఏర్పడలేదు. తెలంగాణ భావన అంటేనే వ్యతిరేకతలు ఉన్నకాలం అది. జర్నలిస్టులు తెలంగాణ వారే అయినా బయటపడి బహిరంగంగా మాట్లాడే పరిస్థితులు లేవు. వేధింపులు ఎదుర్కొనే ధైర్యం కూడా లేదు. పరాధీనులుగా ఉన్న తెలంగాణ జర్నలిస్టులకు తొలి ప్రేరణ తొలి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న జర్నలిస్టులే. 1996 నుంచి ప్రారంభమైన మలి తెలంగాణ ఉద్యమ కదలికలు, తెలంగాణ పరిస్థితులపై మేధావులు, బుద్ధి జీవులు పెంచిన అవగాహనలు, తెలంగాణ అస్తిత్వ సమస్యను అన్ని కోణాల నుంచి అర్థం చేసుకున్న కొత్త అవగాహనలు తెలంగాణ జర్నలిస్టులను కొత్త దృక్కోణాల్లోకి మళ్లించింది. పూర్వ రంగంలో జరిగిన తెలంగాణ జర్నలిస్టు ముఖ్యుల సమావేశాలు, అప్పటికే ఆధిపత్యం, అస్తిత్వం, తెలంగాణ తోవల నడిచిన చర్చ, సంస్కృతి, అస్తిత్వాల ప్రత్యేక వేదికల ఏర్పాట్లు చర్చోప చర్చల కార్యరంగం ఉన్నది. బహిరంగంగా మాట్లాడితే ఏమవుతుందోనన్న భయాల మధ్య, తెలంగాణ అస్తిత్వం, సంస్కృతి, విముక్తి, ఆధిపత్య భావ జాలాల సారాంశాలూ స్వరూపాలూ అవగాహన చేసుకున్న గుప్పెడు మందితో ఇది ప్రారంభం అయ్యింది. అప్పటికే లబ్ధ ప్రతిష్టులయిన, తెలంగాణపైన బహిరంగంగా మాట్లాడుతున్న వాళ్ల మద్దతుతో, కసరత్తు ప్రారంభం అయ్యింది. ఈ చర్చోపచర్చల వల్ల తేలేది ఏమీ లేదు, తెలంగాణ భూమి పుత్రులుగా కార్యరంగంలోకి దూకడమే అని తెగించి ఆ పిడికెడు మంది తలపడ్డారు. అప్పటికి ప్రాంతీయ అస్తిత్వాలకు సంబంధించిన అవగాహనల్లో 'తటస్థత' రాజ్యం ఏలుతున్నది. అదొక కపట నినాదం, ఆధిపత్య భావజాలాన్ని కాపాడే సాధనం అని 'తటస్థత' అనే ఒక భ్రమను తెలంగాణ జర్నలిస్టుల ఫోరమ్ ఏర్పాటు బద్దలు కొట్టింది. తెలంగాణలో అన్ని రంగాల ఉద్యోగులు, బుద్ధి జీవులు, అందరూ తెలంగాణ అంటున్నప్పుడు, జర్నలిస్టులు 'తటస్థత' పేరిట అటు ఇటూ కాకుండా ఉండకూడదని, తెలంగాణ బిడ్డలుగా తెలంగాణ తల్లి విముక్తి మన బాధ్యత అని కుండబద్దలు కొట్టింది టీజేఎఫ్. 'తెలంగాణ, మే, 31' అనే ఒక పుస్తకం 13 వ్యాసాల సంకలనం ఆనాడే ఆవిష్కృతమయింది. 'ఆఖ్‌రీ మోఖా-ఔర్ ఏక్ దక్కా' అనే నినాదంతో ఒక చిన్న కరపత్రం. జర్నలిస్టులు 'తటస్థత'ను బద్దలు కొట్టి బయటపడ్డారు. పన్నెండేండ్లపాటు తెలంగాణ అన్ని ఉద్యమాల్లో, అన్ని ఆందోళనల్లో, అన్ని పార్టీల అనుసంధానంలో, ఎక్కడ చూసినా జర్నలిస్టులే కనబడే స్థాయికి ఎదిగింది. ఒకవైపు ఆందోళనలు, మోర్చాలు, ఊరేగింపులు, సభలు, ధూమ్‌ధామ్‌ల్లో పాల్గొంటూనే, మరో వైపు ఉద్యమం చతికిలపడ్డప్పుడల్లా అది మళ్లీ లేచి నిలబడడానికీ, మరొకమాటు ఎగసిపడేలా ఊపిరులూదడానికి ఫోరమ్ బహుముఖ కార్యక్రమాలు చేపట్టింది. పని భద్రత, ఉద్యోగుల జీత భత్యాలు, వేజ్ బోర్డుల సాధనలో మాత్రమే కూరుకుపోయి గిడస బారిన ట్రేడ్ యూనియన్ రాజకీయాలు బద్దలయ్యాయి. తెలంగాణ జర్నలిస్టులు తెలంగాణ కోసమే అన్న ఏకత్వం సాధ్యమయ్యింది. యాజమాన్యాలు ఎవరివైనప్పటికీ, జర్నలిస్టులు తెలంగాణ చైతన్యంతో సమస్యలను లేవనెత్తారు. తెలంగాణపై అన్ని కోణాల్లో వార్తలు రాయడం, వ్యాసాలు రాయడం ప్రారంభం అయ్యింది. నీటిగోస, నియామకాల వివక్ష, నిధుల మళ్లింపులతో పాటు వలస ఆధిపత్యం, భావనలు, పోకడలు, అస్తిత్వ వాదనల కథనాలు విపరీతంగా రాయడం ఒక చైతన్యం అయితే ప్రత్యక్షంగా ఉద్యమంలో మమేకం కావడం మరో పార్శ్వం. అదే జర్నలిస్టుల ఫోరమ్ ప్రధాన మలుపు. అటు ఉద్యోగులు, ఉపాధ్యాయులు మాత్రమే కాకుండా ఆర్ట్స్ కాలేజ్ కేంద్రంగా ప్రారంభం అయిన విద్యార్థి ఉద్యమం వెంట జర్నలిస్టులు ఉన్నారు. జేఏసీ ఏర్పడడంలో కానీ, విద్యార్థులు నిర్బంధం ఎదుర్కొన్న సందర్భాల్లో కానీ, విద్యార్థులు ఉద్యమ సమస్యలు ఎదుర్కొన్న సందర్భంలో కానీ, చివరకు క్యాంపస్ నిర్బంధం సందర్భంలో కానీ జర్నలిస్టులు విద్యార్థులతో భుజం భుజం కలిపి పోరాడారు. రోజుల తరబడి విద్యార్థి సమూహాల మధ్య జీవించారు. మరోవైపు సింగరేణిలో నిర్బంధం సందర్భంలో తెలంగాణ జర్నలిస్టుల పోరాటం ఎన్నదగింది. సింగరేణి ఉద్యమం మీద ముద్రలు వేసి అణచివేసే ప్రయత్నం చేసినప్పుడు అన్ని పార్టీల నాయకులను కలుపుకొని సింగరేణి జైత్రయాత్ర చేసి లక్షలాది మందితో సమావేశాలు ఏర్పాటు చేసింది జర్నలిస్టుల ఫోరమ్. కార్మిక, విద్యార్థి, బుద్ధి జీవుల మధ్య జర్నలిస్టులు పని చేసిన ఈ తొలి సందర్భం%--%ఉద్యమ విశేషం కూడా. అసెంబ్లీలో తెలంగాణ మాట వినపడకూడదు అన్నప్పుడు 'మాక్ అసెంబ్లీ' ఏర్పాటు చేసి పెద్దఎత్తున ప్రజాప్రతినిధులను కూడగట్టి తెలంగాణ కేతనం ఎగరేసింది జర్నలిస్టులే. అంతటా నిర్బంధం. కదలడానికి మెదలడానికి కాని కాలం. ఆ సమయంలో 144 సెక్షన్ లను అధిగమించి గన్‌పార్క్ స్థూపం నుంచి ఆర్టీసీ కళ్యాణమండపం దాకా పదివేల మంది జర్నలిస్టులతో ఊరేగింపు జరిపింది. ఒకవైపు ఉద్యమంలో రకరకాల అభిప్రాయ భేదాలు వచ్చిన కాలం అది. ఆర్టీసీ కళ్యాణ మండపంలో తెలుగుదేశం, కాంగ్రెస్, సిపీఐ, బీజేపీ, టీఆర్ఎస్ సహా అన్ని పార్టీలను కూడగట్టి మరోవైపు అదే వేదిక మీద గద్దర్, కేసీఆర్ 'అలాయ్ బలాయ్' చేయించింది జర్నలిస్టుల ఫోరమ్. ఇదంతా ఒకెత్తు అయితే, ఒక అస్తిత్వ ఉద్యమ సందర్భంలో కానీ, మరే ఉద్యమ సందర్భంలో కానీ ఇప్పటి వరకు రెండువేల మంది జర్నలిస్టులు ఢిల్లీకి వెళ్లిన ఘట్టం ఇప్పటివరకు చరిత్రలో లేదు. తెలంగాణ నుంచి ప్రత్యేక రైలు కట్టుకుని 2 వేల మంది జర్నలిస్టులు ఢిల్లీ వెళ్లి ఊరేగింపు జరిపి పార్లమెంటు పక్కలో టెంట్ వేసి అన్ని పార్టీల నాయకులతో రోజంతా ధర్నా చేసిన ఘనత జర్నలిస్టు ఫోరమ్‌దే. ఇదొక మహత్తర ఘట్టం. చలో హైదరాబాద్‌లో మేమున్నాం, సాగరహారంలో మేమున్నాం, ఓయూలో, కేయూలో, ఉద్రుతలూగే ప్రజా శ్రేణుల్లో మేమున్నాం. చివరగా ఒక మాట: 'తెలంగాణ బిల్లు అసెంబ్లీలో చర్చకు వస్తున్నది. మన వాళ్ల ఏర్పాట్లు ఏమీ లేవు. ఏమన్న చెయ్యండి. రేపు అసెంబ్లీలో పార్టీలకు అతీతంగా తెలంగాణ ఎమ్మెల్యేలు బిల్లుకు మద్దతు పలకాలె. ఒక్క ఫోరమ్ వల్లనే ఇది సాధ్యం అవుతుంది' అంటూ తెలంగాణ జర్నలిస్టు ఫోరమ్‌కు కేసీఆర్ ఫోన్. దీంతో, ఒకేపూటలో ఎస్ఎమ్ఎస్‌ల ద్వారా అన్ని పార్టీల్లోని తెలంగాణ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను లక్డికాపూల్ హొటల్‌కు రప్పించి, 'ఫ్లోర్ మేనేజ్ మెంట్' రూపకల్పన జరిపింది, అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహాన్ని రచించింది తెలంగాణ జర్నలిస్టుల ఫోరమ్. తెలంగాణ ప్రకటన తర్వాత తెలంగాణ జర్నలిస్టుల ఫోరమ్ 10 వేల మంది జర్నలిస్టులతో బ్రహ్మాండమైన సభ నిర్వహించింది. కేసీఆర్‌తో పాటు అన్ని రాజకీయపార్టీల నాయకులు హాజరైనారు. తెలంగాణ జర్నలిస్టు పోరాట అనుభవం, కార్యాచరణ జర్నలిస్టు ఉద్యమాలకు ఒక కరదీపిక. ఈ పోరాటం చరిత్రకు ఎక్కదగింది. జై తెలంగాణ.

# హనుమ తిరుమలలో పుట్టాడా?!

చరిత్ర ఊహాజనితం కాదు. అదొక ప్రామాణిక శాస్త్రం. చరిత్రను నిర్ధారించడానికి ఆధారాలు ఉండాలి. సాహిత్య, శాసనసంబంధమైన ఆధారాలను కూడా చరిత్ర గౌరవిస్తుంది. ఆమోదిస్తుంది. ఆంజనేయుడు తిరుమల కొండల్లోనే పుట్టాడంటూ ఇటీవల మళ్ళీ విన్పిస్తున్న వాదన ఆశ్చర్యానికి గురిచేస్తోంది. పైగా ఆంజనేయుడు తిరుమల కొండల్లోనే పుట్టాడని పురాణ, చారిత్రక, శాసన ఆధారాలతో చెబుతున్నామంటూ చేస్తున్న ప్రచారం సత్యదూరం. ఇది ఎలా అవాస్తవమో ఒక చారిత్రక పరిశోధకుడిగా నా పరిశీలనను వివరిస్తాను. తిరుమల కొండలు అని ఇప్పుడు పిలుస్తున్న ప్రాంతానికి సుదీర్ఘమైన చరిత్ర ఉంది. క్రీస్తుశకం 1వ శతాబ్దికి పూర్వం ఈ ప్రాంతానికి వేంగడం అని పేరు. క్రీ.శ. 1013 ప్రాంతం నుంచి తిరుమల అనే పేరు ప్రచారంలోకి వచ్చింది. క్రీ.శ. 1234 ప్రాంతం నుంచి ఎగువ, దిగువ తిరుపతులను కలిపి తిరుపతి అని పిలవడం మొదలు పెట్టారు. ఈ కొండలగురించి, ఇక్కడ సెలయేర్లు, జంతువులు, పక్షులు, చిన్న చిన్న ప్రాణులు, కడకు తూనీగలు, సీతాకోకచిలుకల గురించి, వృక్షాలు, చిట్టి పొదలు, ఔషధ తీగలు, మొక్కలు వంటి అనేక వివరాలు తమిళ సంగ సాహిత్యంలో నమోదైనాయి. ఇది క్రీ.శ. ఒకటి%--%మూడు శతాబ్దాల మధ్యకాలంలో దశలవారిగా రచించబడిన అత్యంత ప్రాచీనమైన సాహిత్యం. ఈ సాహిత్యంలో ఎక్కడా ఆంజనేయుడు గురించి ఒక్క ప్రస్తావన కూడా లేదు. దీని తరువాత తిరుమల గురించి విలువైన వివరాలు తెలిపే అత్యంత ప్రాచీన సాహిత్యం ఆళ్వార్లు అనబడిన పన్నెండుగురు రచించిన ప్రబంధాలు. ఇవీ తమిళ సాహిత్యకృతులే. క్రీ.శ. నాలుగు%--%తొమ్మిది శతాబ్దాల మధ్య వీటి రచన జరిగింది. వీటిలో కూడా ఎక్కడా ఆంజనేయుడి ప్రస్తావన లేదు. అలాగే ప్రాచీన తమిళ సాహిత్యమైన క్రీ.శ. 750 ప్రాంతపు శిలప్పదికారంలో గాని, తోల్కాపియంలో గాని, వైఖానస ఆగమంలోగాని, యమునముని స్తోత్రరత్నంలో గాని ఆంజనేయుడు ఎక్కడా కనిపించడు. తిరుమలలో పదవ శతాబ్దం ప్రాంతం నుంచి నివశించి వేంకటేశ్వరునికి సేవలు చేసుకున్న అలవందర్ తిరుమలనంబి వంటివారి మాటల్లోనూ ఎక్కడా హనుమంతుడి ప్రస్తావన వినపడదు. తిరుమలను పలు పర్యాయాలు సందర్శించిన రామానుజాచార్యులు (క్రీ.శ.1017%--%1137) మాటల్లో కూడా ఆంజనేయుడు లేడు. నాదముని వంటి ఇతర ఆచార్య పురుషులు మాటల్లోనూ తిరుమలలో ఆంజనేయుడు జన్మించాడనే అంశం గురించి ఒక్కసారి కూడా ప్రస్తావించడం జరగలేదు. అసలు తిరుమలలో వేంకటేశుడు తప్ప మరొక దేవతాస్థానం, విగ్రహం, గుడి ఉండరాదనీ, పూజా కార్యక్రమాల్ని వేంకటేశ్వరునికి నిర్వహించేవారు సైతం రాత్రి దిగువ తిరుపతికి చేరుకుని విశ్రమించాలని రామానుజాచార్యులే నియమం పెట్టారు. తిరుమలకు ఆంజనేయుడికి ఎలాంటి సంబంధం లేదనే విషయాన్ని పై సాహిత్య ఆధారాలు స్పష్టపరుస్తున్నాయి. ఇక తిరుమల ఆర్థిక పుష్టికి, ప్రతిష్ఠ పెరుగుదలకు పలు రకాల దానాలు, కార్యక్రమాలు ద్వారా కృషిచేసిన కడవన్ పెరుందేవి తిరుమలలో వేయించిన క్రీ.శ.966 నాటి తొలి శాసనంలో గానీ, ఆ తరువాతి శాసనాల్లో గానీ ఆంజనేయుడి గురించి ప్రస్తావన లేదు. తొలుత రాముడు పురుషోత్తముడిగా, ఆదర్శపాలకుడుగా గుర్తించబడినాడే గాని దేవుడుగా భావించ బడలేదు. రాముడు కాలం తరువాత చాలా కాలానికి ఆయన్ను దేవుడుగా భావించడం, ఆ భావనను ప్రచారం చేయడం జరిగింది. రాముడి అనుచరుడైన ఆంజనేయుడిని భక్తుడిగా, దైవంగా భావించే ప్రచారం కూడా కొన్ని వందల సంవత్సరాలకు జరిగింది. అందుకే తొలుత రాముడికి, ఆ తరువాత ఆంజనేయుడికి ఆలయాలు నిర్మించారు. ఉత్తర దక్కన్ ప్రాంతం నుండి తిరుమలకు వచ్చిన మహంతుల కాలానికి ఒకటి రెండు శతాబ్దాల ముందు- చివరి విజయనగర పాలకుల కాలాన- తిరుమలలో ఆంజనేయుడి విగ్రహాలతో కూడిన గుడులు నిర్మించబడి ఉండవచ్చు. అంతేగానీ అంజనేయుడు తిరుమలలో జన్మించలేదు. తిరుపతిలో రామాలయం నిర్మాణం జరిగిన తర్వాత మాత్రమే తిరుపతి, తిరుమలల్లో ఆంజనేయ ఆలయాల నిర్మాణం ఆరంభమైంది. అసలు తిరుపతి పుట్టిందే 1130లో. ప్రస్తుతం మనం పిలుచుకుంటున్న తిరుమల కొండల పేర్లు, ఆధునిక కాలంలో ఏర్పడినవే. ప్రాచీనమైన పేర్లు కాదు. అసలు ఏడుకొండలు అనేది డాక్టర్ సి. నారాయణరెడ్డి సినిమా పాటల్లో ఉపయోగించిన తరువాతే ప్రచారంలోకి వచ్చింది. వేంకటేశుని ఏడుకొండలవాడా అని భక్తులు పిలుచుకోవడం ఆరంభమైంది. నిజానికి ప్రత్యేకంగా ఏడు కొండలు లేనేలేవు. ఇక్కడి కొండల్ని స్థానికంగా ఉన్నవారు పలానా మిట్ట, గుట్ట, తిప్ప, దరువు అనే పిలుచుకొనేవారు. కాబట్టి, వాస్తవాల కంటే కల్పనలకే ప్రాధాన్యమిచ్చిన పురాణాలను ప్రచారంలోకి తీసుకురావడం సరికాదని నా అభిప్రాయం. సాహిత్య ఆధారాల్లో ప్రధానమైనదిగా పేర్కొంటున్న 'వేంకటాచల మహత్యం' అన్నది కథలు, గాథలుతో కూడిన గ్రంథం మాత్రమే. చారిత్రక ఆధారంగా ఉదహరించదగిన గ్రంథం కాదు. అందునా ఆంజనేయుడి జన్మ గురించి ధృవీకరించడానికి ఎంతమాత్రం ఉపయోగకరమైనది కాదు. రామాయణం మూల రచనకు పదిహేను వందల సంవత్సరాల తరువాత సంకలనం చేయబడిన విషయాలతో కూడిన 'వేంకటాచలం మహత్యం' గ్రంథం ఆంజనేయుడి పుట్టుక తిరుమల అని ఎలా నిర్ధారిస్తుంది? అసలు మనం దేవుడిగా కొలుస్తున్న ఆంజనేయుడు ఎవరు? చరిత్ర ఆంజనేయుడిని ఎక్కడ, ఎలా గుర్తిస్తుంది అనేది పరిశీలిద్దాం. సింధు నదీ పరీవాహక ప్రాంతంలో ఆర్యులతో జరిగిన ఘర్షణలతో దక్షిణానికి వలసలు సాగించి, దక్కన్ వరకు వ్యాపించిన ఆఫ్రికన్ తొలి వలస వారసులు చిన్న చిన్న రాజ్యాల్ని ఏర్పరుచుకున్నారు. వారిలో ఆంజనేయుడు ఒకడు. ఉత్తర ప్రాంతానికి చెందిన రాముడి గుణగణాల గురించి, ఆదర్శ పాలన గురించి ఆంజనేయుడు వినేవాడు. రాముడి రాజధాని సాకేత(అయోధ్య)నుంచి దక్కన్‌కు ఆనాటికి ఏర్పడి ఉండిన రహదారి మీదుగా వచ్చిపోయే వారి ద్వారా ఇవన్నీ తెలిసేవి. వీటితో రాముడిపై ఆంజనేయుడు అభిమానం పెంచుకున్నాడు. ఆరాధన స్థితిలో హనుమంతుడు ఉండిన ఆ కాలంలోనే రాముడు సాకేత నుంచి దక్షిణాపథానికి వస్తున్నాడని తెలుసుకుని, వెళ్లి కలిశాడు. ఆయన అనుచరుడిగా మారి, సేవలను అందించాడు. దీన్ని బట్టి ఆంజనేయుడు దక్కన్, దాని దగ్గరి ప్రాంతాలవాడని చెప్పవచ్చు. ఆ నాటికి తెలుగుభాషే లేదు. ఆంజనేయుడు తెలుగువాడనటం భావ్యం కాదు. సంస్కృతం, ప్రాకృతాలను త్యజించి క్రీ.పూ. రెండవ శతాబ్దిలో తెలుగుభాష పుట్టింది. రాతలేని భాషగా దీర్ఘకాలం కొనసాగింది. ఆ తరువాత రాత తెలుగుపుట్టి తాళపత్రాలపైకెక్కింది. అవేవీ లభ్యం కాలేదు. శాసన తెలుగు క్రీ.శ. 575లో రేనాటిచోళుల పోషణలో పుట్టింది. అసలు ప్రపంచంలోనే రాత అనేది 3100 సంవత్సరాల నాడు మాత్రమే పుట్టింది. అంటే రాముడు, ఆంజనేయుడు కాలానికి రాత లేదు. మాట మాత్రమే భాషకు ఆయుధం. ఒకరి నోటి నుంచి మరొకరికి వల్లివేయటం ద్వారానే విజ్ఞాన విషయ వ్యాప్తి జరిగేది. అసలు క్రీ.పూ. 850 ప్రాంతంలో జరిగిన మహాభారత 'కురుక్షేత్ర యుద్ధం' తరువాత ఐదు శతాబ్దాలకు క్రీ.పూ. మూడవ శతాబ్దిలో మహాభారతం, రామాయణం రచించబడ్డాయి. వీటి రచన జరిగిన మరో ఐదారువందల సంవత్సరాల తరువాత గుప్తులకాలంలో పురాణాలు పుట్టుకురావటం జరిగింది. ఇక పురాణాల్ని పరిశీలిస్తే వాటిలో చారిత్రక విషయాలు పదిశాతం కూడా లేవు. వాటిలో కల్పితాలే ఎక్కువ. అందుకే వాటిని పుక్కిటిపురాణాలు అంటారు. వాటి ఆధారంగా ఆంజనేయుడు జన్మ ప్రాంతం గురించి చెప్పడమంటే 19వ పురాణాన్ని సృష్టించడమే అవుతుంది. ఇది వేంకటేశ్వరుడికి, తిరుమలకు, రాముడికి, ఆంజనేయుడికి కూడా అపచారం చేసినట్లే. రామజన్మభూమి, బుద్ధ జన్మభూమి, కృష్ణ జన్మభూమి, అల్లా జన్మభూమి, క్రీస్తు పుట్టిన ప్రదేశం... ఈ వరుసలో ఆంజనేయ జన్మభూమి అంటూ మరొక వివాదం రాజెయ్యడం ఇప్పుడు అవసరమా? వివిధ విశ్వాసాలుగల ప్రజలు కలిసి జీవించే భారత నేలలో ఇటువంటి వివాదాలు చిచ్చును మాత్రమే మిగులుస్తాయి.

## పొగ త్రాగి పాడవ్వకురా..!!

**పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా**

పొగాకు చుట్టలు కాల్చకురా..!
పుడమికి దూరం అవ్వకురా..!
పొగాకు కాల్చినా పొగనే వచ్చు..
నీవు పీల్చిన పొగ నీలో పెట్టును చిచ్చు..
బీడీలలో ఉన్నది పొగాకే..
సిగరెట్లలో ఉన్నది పొగాకే..
చుట్టలలో ఉండేది పొగాకే..
హుక్కాలో కాల్చేది పొగాకే..
ఏది కాల్చినా పొగయే వచ్చును..
పొగ పీల్చితే రోగమే వచ్చును..
కాల్చిన పొగ ప్రకృతిలో చేరు..
పీల్చిన పొగ తనువుల్లో చేరు..
ఊపిరి తిత్తుల్లో చేరి గోడలకు పట్టును..
ఊపిరి సల్పకుండా ఇబ్బంది పెట్టును..
ఊపిరాడకుండా జేసే దగ్గును కల్గించు..
క్యాన్సర్ వ్యాధిని నీలో కల్గించు ..
తొందరగా నీ ప్రాణాన్ని హరించు ..
పొగ మానకుంటే ప్రాణాలు దక్కవు..
మీ కుటుంబాలకు తిప్పలు తప్పవు..
పెదవుల క్రింద పొగాకు పెట్టకు ..
పొగాకు మత్తుకు బానిస అవ్వకు ..
పొగాకు పీల్చడం వదిలి పెట్టు..
అదే నీ ఆరోగ్యానికి తొలిమెట్టు..
సుఖ జీవన సారం నేర్చుకో ..
అందరితో కలసి ఆనందం పంచుకో..!!

**యం. తారాసింగ్**
**జిల్లా:నాగర్ కర్నూల్.**

# ధూమపానానికి దూరంగా ...!

**(నేడు నో టుబాకో డే సందర్భంగా..)**



కరోనా వైరస్ మానవ శరీరంలో ప్రధానంగా ఊపిరితిత్తులపై ప్రభావం చూపుతుంది. కొందరిలో ఈ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. గత ఏడాది ధూమపానం అలవాటు ఉన్నవారికి కరోనా ప్రభావం తక్కువే అని ప్రచారం జరిగింది. కానీ అది వాస్తవం కాదని అమెరికాలోని సౌత్ కాలిఫోర్నియా విశ్వ విద్యాలయానికి చెందిన వైద్య నిపుణులు తెలియ జేస్తున్నారు. ధూమపానం, మద్య పానం చేసే వారిపైనే కోవిడ్ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. "ధూమపానం ఆరోగ్యానికి హానికరం" అనే ప్రకటన మనకి ఎక్కడ చూసినా కన్పిస్తుంది. ఇటువంటి ప్రకటనలు మనం సినిమాల్లో కూడా చూస్తుంటాము.. పొగతాగేవారిపై ఏ పౌరుడైనా జరీమానా విధించవచ్చు. 2003 లో వచ్చిన కోఫ్తా చట్టం ప్రకారం పాఠశాలలకి దగ్గర్లో పొగాకు ఉత్పత్తులని అమ్మరాదు. 18 సంవత్సరాలు లోపు ఉన్నవారికి పొగాకు ఉత్పత్తుల ని అమ్మరాదు. అనుతించిన స్థలాల్లో తప్ప బహిరంగ ప్రదేశాలలో ధూమపానం చేయరాదు. 2019 నుంచి పొగాకు వినియోగం తీవ్రమైన మరణాలకి కారణం అవుతుంది అనే క్యాప్షన్ ని వివిధ స్థలాల్లో ప్రదర్శించాలని ఆరోగ్య శాఖ తెలిపింది. స్మోకింగ్ చేసే అలవాటు ఉన్నవారు త్వరగా వయసు మీద పడినట్లు కనిపిస్తారు. డీ హైడ్రేషన్ కారణంగా వారి చర్మం పాలి పోయినట్లుగా మారుతుంది. దంతాలతోపాటు పెదాలు, చిగుళ్లు రంగు మారతాయి. సిగరెట్ కాల్చే అలవాటు ఉన్న వారిలో గుండె జబ్బుల ముప్పు కూడా ఎక్కువే. పొగాకు ఉత్పత్తు వినియోగం వల్ల రక్తం గడ్డకట్టడం, ధమనులు గట్టిపడటం, అధిక రక్తపోటు, కిడ్నీలు విఫలం కావడం తదితర సమస్యలు అధికమవుతాయి. ఊపిరితిత్తుల పైన కూడా ధూమపానం ప్రభావం అధికంగా ఉంటుంది. పొగతాగేవారి నుండి దుర్వాసన వస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనా ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా పొగతాగేవారిలో 12 శాతం మంది మనదేశంలో ఉన్నారు. ప్రపంచీకరణ నేపథ్యంలో పెరుగుతున్న పబ్ కల్చర్ వల్ల మహిళలలో కూడా క్రమంగా ధూమపానం వినియోగం పెరుగుతుంది. పొగతాగేవారి కే కాకుండా, ఆ పొగ పీల్చేవారికి కూడా అనారోగ్య సమస్యలు తలెత్తున్నాయి. పొగాకు నియంత్రణ నిబంధనలు ఎన్ని ఉన్నా సరైన పర్యవేక్షణ లేకపోవడంతో పొగరాయుళ్లు అడ్డూ అదుపు లేకుండా పొగలని రింగు రంగులుగా గాలిలో వదులుతున్నారు. గుట్కాలు, పాన్ పరాగ్ ల వినియోగం యువతలో అధికంగా ఉంది. దీని వల్ల నోటి క్యాన్సర్ వస్తుంది. ప్రజారోగ్యమే అత్యంత ముఖ్యమైన అంశంగా పాలకులు భావించాలి. భూటాన్ ధూమపాన రహిత దేశంగా అవతరించి ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచింది. స్మోకింగ్ చేసే అలవాటు ఉన్నవారు త్వరగా వయసు మీద పడినట్లు కనిపిస్తారు. డీ హైడ్రేషన్ కారణంగా వారి చర్మం పాలి పోయినట్లుగా మారుతుంది. దంతాలతోపాటు పెదాలు, చిగుళ్లు రంగు మారతాయి. సిగరెట్ పొగలో ప్రమాదకరమైన కార్సినోజెన్ సమ్మేళనాలు ఉంటాయి. ఇవి మగవాళ్లలో వీర్యకణాల సంఖ్యను తగ్గిస్తాయి. పొగతాగే అలవాటు ఇతర ఫెర్టిలిటీ సమస్యలకు కూడా దారితీస్తుంది. ఈ అలవాటును మానేసిన మూడు నుంచి ఆరు నెలల్లో వీర్యకణాల సంఖ్య గణనీయంగా పెరుగుతుందని డాక్టర్లు చెబుతున్నారు. ప్రపంచీకరణ తర్వాత మినీ సిగరెట్లు కూడా అందుబాటులోకి వచ్చాయి. తర్వాత వీటిని నిషేధించారు. గాట్స్ సంస్థ చేపట్టిన సర్వే లో మన దేశంలో పొగాకు తాగేవారిలో ఐదుగురు ప్యాక్ లపై హెచ్చరికలని చూస్తున్నారని, చూసిన ప్రతి ముగ్గురిలో ఒక్కరు ధూమపానం మాని వేస్తున్నారని తేలింది. అంటే ప్రభుత్వాలు మరికొంత ధూమపానానికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తే పొగరాయుళ్ల శాతం తగ్గుతుంది. మరోవైపు దేశంలో లక్షల మంది బీడీ కార్మికులు ఉన్నారు. వీరికి ప్రత్యామ్నాయ మార్గాలను చూపించసాల్సిన అవసరం వుంది. ప్రతి ఏడాది మే 31 న నో టుబాకో డే ని నిర్వహిస్తారు. ఈ దినోత్సవానికి మరింత ప్రాధాన్యత కల్పించాలి. విద్యాలయాలలో పొగాకు వినియోగం వల్ల వచ్చే నష్టాలపై అవగాహన సదస్సులు నిర్వహించాలి. ధూమపానం, మద్యపానాలని ప్రభుత్వాలు ఆదాయ వనరులుగా చూడకూడదు.

**వ్యాసకర్త-యమ్. రామ్ ప్రదీప్,**
**తిరువూరు, 9492712836**

# అందుబాటులో మోనోక్లోనల్ యాంటిబాడి డ్రగ్ ఇంజెక్షన్

**నరసరావుపేట మహాత్మాగాంధీ హాస్పిటల్ లో కరోనా సోకిన ఇద్దరికి విజయవంతంగా డోసు**

నరసరావుపేట,మే 30, ప్రజాపాలన ప్రతినిధి: దీర్ఘకాలిక వ్యాధులు ఉండి కరోనా సోకిన వారు సత్వర ఉపశమనానికి యాంటీబాడీ కాక్ టెయిల్ డ్రగ్ ఇంజెక్షన్లు అందుబాటులోకి వచ్చినట్లు నరసరావుపేట మహాత్మాగాంధీ హాస్పిటల్ చీఫ్ డాక్టర్ కారసాని శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ డ్రగ్ మొట్టమొదట గా గత సంవత్సరం నవంబర్ నెలలో అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్ తీసుకోవటం జరిగిందన్నారు. అయన వెంటనే కోలుకొని విధుల్లో పాల్గొనడం జరిగిందని తెలిపారు. ఈ డ్రగ్ ఇటీవల భారతదేశంలోకి సిప్ల కంపెనీ వారి మార్కెటింగ్ కొలాబరేషన్ తో అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు. రెండు రోజుల క్రితం స్థానిక మహాత్మాగాంధీ హాస్పిటల్ లో ఇద్దరికీ ఇవ్వడం జరిగిందన్నారు.. ప్రముఖ వైద్యులు డాక్టర్ డాక్టర్ ప్రదీప్ రెడ్డి, భరత్ రెడ్డి,శ్రీకాంత్ ల పర్యవేక్షణలో ఇద్దరు కరోనా రోగులకు రీజెనరాన్ యాంటీబాడీ కాక్ టెయిల్ ఇంజెక్షన్ డోసులు ఇచ్చారు. దీనిపై ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ కారసాని శ్రీనివాసరెడ్డి ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కరోనా సెకండ్ వేవ్ లో ఇదొక దివ్యమైన ఔషధం అని అభివర్ణించారు. ఒక్కొక్కరికి ఒక్కో డోసు మాత్రమే సరిపోతుంది. దీన్ని వాడడం వల్ల ఆసుపత్రిలో ఉండే పనిలేకుండా బెడ్స్, ఆక్సిజన్ కోసం వేచి చూసే అవసరం లేదని అన్నారు. డోసు తీసుకున్న అరగంట సేపు వైద్యుల పర్యవేక్షణలో ఉండాలని తెలిపారు. దీని ధర 60వేలు.




## దాసరి నారాయణ రావు వర్ధంతి సందర్భంగా నివాళులు:గవర్నర్ బండారు దత్తాత్రేయ



హిమాచల్ ప్రదేశ్, మే 30, ప్రజాపాలన ప్రతినిధి: దాసరి నారాయణరావు 4వ వర్ధంతి సందర్భంగా హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ బండారు దత్తాత్రేయ వారికి నివాళులు పీరించడం జరిగింది. దాసరి నారాయణ రావు ఉత్తమ దర్శకులే గాకుండా అంతకుమించి అంతకుమించి మంచి నటులు, చక్కని రచయిత అని బండారు దత్తాత్రేయ కొనియాడారు. వారు తీసినటువంటి గొప్ప సినిమాల ద్వారా మంచి పేరు ప్రఖ్యాతలు గడించారని, వారు తీసిన ఒసేయ్ రాములమ్మ ఆనాటి సామజిక పరిస్థితులకు అద్దం పట్టిందని, అది తెలుగు ప్రజలపై ఎంతో ప్రభావాన్ని చూపించిందని, సమాజం యొక్క ఆకాంక్షలను, ప్రత్యేకించి పీడిత వర్గాల ఆకాంక్షలను, వారి జీవన శైలిని ప్రతిబింబించిందని, వారు తీసిన బొబ్బిలి పులి, సర్దార్ పాపారాయుడు లాంటి సినిమాలు ఆణిముత్యాలుగా పిలవబడుతున్నాయని ఈ సందర్భంగా కొనియాడారు. దాసరి నారాయణ రావు రాజకీయాల్లోకి సైతం ప్రవేశించి కేంద్ర మంత్రి గా దేశానికి సేవలందించారని, తనకు వారు అత్యంత ఆత్మీయులు అని, వారు సినిమాల్లోనూ, సామజిక జీవనం లోనూ తనదయిన ముద్ర వేశారని, సామాజిక అసమానతలను రూపుమాపడమే మనం వారికిచ్చే నిజమైన నివాళి అవుతుందని బండారు దత్తాత్రేయ అన్నారు. ఎన్ టీవీ బ్యూరో చీఫ్ శ్రీ చంద్ర శేఖర్ సోదరుడు కోటేశ్వరరావు మృతి పట్ల హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ బండారు దత్తాత్రేయ చంద్ర శేఖర్ రావు గారితో ఫోన్ లో మాట్లాడి తన తీవ్ర సంతాపాన్ని తెలియజేసారు. కోటేశ్వరరావు అకాల మరణ వార్త తనకు మిక్కిలి బాధ కలిగించిందని, వారు మరొకరికి సహాయం చేయడానికి వెళ్లి ఆక్సిడెంట్ కి గురికావడం తనను తీవ్రంగా కలిచివేసిందని, మంచి భవిష్యత్తు కలిగిన కోటేశ్వర్ రావు అకాల మరణం పట్ల తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి కలగాలని, ఈ దుఃఖ ఘడియల్లో చంద్రశేఖర్ కి మరియు కోటేశ్వర్ రావు కుటుంబ సభ్యులకు భగవంతుడు శక్తి ని, ఆత్మ స్థైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు బండారు దత్తాత్రేయ తెలిపారు.

# అభివృద్ధి సంక్షేమానికి రెండేళ్లు

మాచర్ల, మే 30, ప్రజాపాలన ప్రతినిధి: ఒకప్పుడు మాచర్ల నియోజకవర్గం అంటే అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండేది. వెనుకబడ్డ ప్రాంతంగా ఈ ప్రాంతం గుర్తింపబడింది. మహానేత రాజన్న హయాంలో ఈ ప్రాంతం కొంత మేర అభివృద్ధికి ముందడుగు వేసింది అంతకముందు పాలకులు ఆ తర్వాత వచ్చిన పాలకులు మాచర్ల నియోజకవర్గన్ని అభివృద్ధి చేయాలన్న ఆలోచన వారికి తట్టలేదు అనేది అక్షరసత్యం ముఖ్యమంత్రిగా మే 30 2019 నా రాజన్న తనయుడు వైఎస్.జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసారు. మాచర్ల నుండి పిన్నెల్లి. రామకృష్ణరెడ్డి వరుసగా నాలుగవ సారి ఎన్నికయ్యారు. రాష్ట్రంలో రాజన్న పాలనా రావటంతో మాచర్ల నియోజకవర్గం అభివృద్ధి లోకి దూసుకెళ్ళింది. అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా భావించే పల్నాటి రామలక్ష్మణులు అయినా మాచర్ల ఎమ్మెల్యే ప్రభుత్వవిప్ పిన్నెల్లి. రామకృష్ణరెడ్డి అయన సోదరుడు వైఎస్ఆర్సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి.వెంకటరామిరెడ్డి లు నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తూ నియోజకవర్గ ప్రజల మన్ననలు పొందుతున్నారు. అభివృద్ధి సంక్షేమనికి ఎమ్మెల్యే పిఆర్కే పెద్దదిక్కు అయితే కార్యకర్తలకు అండగా పివిఆర్ నిలుస్తు జగనన్న సారథ్యంలో రెండేళ్ల పాలనలో మాచర్ల నియోజకవర్గ ఎనలేని అభివృద్ధి చెందిందని చెప్పవచ్చు. పాఠశాలల రూపురేఖలు మార్చాలనే ఉద్దేశంతో మాచర్ల నియోజకవర్గంలోని అన్ని మండలలలో వందల కోట్ల నిధులతో నాడు బినేడు ద్వారా పాఠశాలల రూపురేఖలే మారాయి. గ్రామాలలో స్వచ్ఛమైన పాలనా అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేస్తే మాచర్ల ఎమ్మెల్యే ప్రభుత్వవిప్ పిన్నెల్లి. రామకృష్ణరెడ్డి గ్రామసచివాలయ వ్యవస్థపై ప్రత్యేక దృష్టి పెట్టి గ్రామాలలో నూతన గ్రామ సచివాలయ భవనాలకు మాచర్ల నియోజకవర్గంలో ప్రతిగ్రామంలో సచివాలయ భవనాలకు నిధులు మంజూరు చేయించి పనులు కూడా ప్రారంభించారు. అలాగే రైతు సంక్షేమం కోసం రైతు భరోసా కేంద్రాలను కూడా ఏర్పాటు చేసి రైతులకు అండగా ఉంటూ రైతు పక్ష పాతిగా నిలిచారు. పల్నాటి ప్రజల చిరకాల వాంఛ అయినా వారికాపూడి శాల నిర్మాణానికి మాచర్ల ఎమ్మెల్యే పిఆర్కే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకోనివెళ్లి వారికాపూడి శాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన ఘనత పిఆర్కే కే దక్కుతుంది. ఆదరణ కోల్పోయిన అభగ్యులకు అన్నగా మరి మాచర్ల నియోజకవర్గంలో ఎందరో ఒంటరి మహిళలకు పెన్షన్లు మంజూరు చేశారు. వయస్సు పై బడిన వారికీ ఇంటికి పెద్దకొడుకుల మారి మాచర్ల నియోజకవర్గంలో అర్హతగల ప్రతిఒక్కరికి పెన్షన్ మంజూరు చేయాలన్న లక్ష్యంతో ఎమ్మెల్యే పిఆర్కే పనిచేస్తున్నారని చెప్పవచ్చు . గ్రామలలో అస్తవ్యాస్తంగా ఉన్న రోడ్ల స్థానంలో సీసీ రోడ్లను ఏర్పాటు చేయించిన ఘనత కూడా పిఆర్కే కే దక్కుతుంది. మాచర్ల పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన తాగు నీరు అందించాలనే ఉద్దేశంతో సాగర్ నీటిని మాచర్ల లోని ప్రతిఒక్క ఇంటికి అందించాలన్న సంకల్పంతో పనిచేస్తున్నారు. నియోజకవర్గంలో డ్వాక్రా మహిళలకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించటం అలాగే ప్రభుత్వ సంక్షేమపథకాలు ప్రతిఒక్క పేదవాడికి అందేలా కృషిచేయటం పిఆర్కే కు మొదటి నుంచి అలవాటుగా చెప్పవచ్చు. మాచర్ల నియోజకవర్గంలో కరోనా రోగులు ఇబ్బంది పడకూడదు అనే ఉద్దేశంతో జిల్లా అధికారులతో మాట్లాడి ఆక్సిజన్ తో కూడిన బెడ్లను ఏర్పాటు చేయించిన ఘనత పిఆర్కే కే దక్కుతుంది. ఇలా చెప్పుకుంటూ పోతే ఒకప్పుడు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న మాచర్ల నియోజకవర్గం జగనన్న సారథ్యంలో రెండేళ్ల పాలనాలో నియోజకవర్గం అభివృద్ధి వైపు పరుగులు తీస్తుంది మాచర్ల నియోజకవర్గంలో ఎక్కడ ఏ సమస్య ఉన్నా ప్రత్యక్షమయ్యే కుటుంబం పిన్నెల్లి కుటుంబం మొదటి నుంచి పేదవర్గాలకు పిన్నెల్లి కుటుంబం ఆసరాగా ఉండడంతో మాచర్ల నియోజకవర్గ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా చరిత్రను తిరగరసి పిన్నెల్లి వంశనికి చెందిన రామకృష్ణరెడ్డి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. నియోజకవర్గంలోని అన్ని మండలలలో పిఆర్కే సోదరులకు ప్రజల నుండి ఆదరణ లభిస్తుంది. ఈ ఆదరణ నేపథ్యంలోనే నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కనుమరుగు అయిందని నియోజకవర్గ ప్రజలు భావిస్తున్నారు. ఇటీవల జరిగిన పంచాయతీ,జిల్లా పరిషత్, మండల పరిషత్, మాచర్ల మున్సిపాలిటీలలో ఎమ్మెల్యే పిఆర్కే సోదరుల సారథ్యంలో వైఎస్ఆర్సీపీ క్లీన్ స్వీప్ చేసింది నియోజకవర్గంలో అన్ని గ్రామ పంచాయతీ సర్పంచ్ లు కూడా వైసీపీ కే దక్కయి ఒకవైపు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకోనివెళ్తుంటే అయన సారథ్యంలో మాచర్ల ఎమ్మెల్యే ప్రభుత్వవిప్ పిన్నెల్లి. రామకృష్ణరెడ్డి నియోజకవర్గన్ని అభివృద్ధి వైపు తీసుకొనివెళ్లటమే స్థానిక సంస్థల ఎన్నికలలో విజయానికి కారణంగా చెప్పవచ్చు. పల్నాటి రామలక్ష్మణులు అభివృద్ధి, సంక్షేమం వైపు నియోజకవర్గన్ని అభివృద్ధి చేస్తూ కార్యకర్తలకు అండగా ఉంటూ పేదవర్గాలకు నేనున్నాను అని భరోసా ఇస్తున్నాడు.

## కరోనా టైంలో విచ్చలవిడిగా డీజే లతో డాన్సులు



పెనుగంచిప్రోలు 30 ఏం (ప్రజాపాలనా) ఎనుగంచిప్రోలు మండలం నవాబుపేట గ్రామంలో అమలులోలేని కర్ఫ్యూ, విచ్చలవిడిగా ఇష్టానుసారం డీజేలతో గుంపులు గుంపులుగా కూడి ఉన్న జనం, ఇప్పటికే గ్రామంలో సుమారు 80 మందికి కరోనా పేషెంట్లు ఉన్నారని, కొత్తగా ఈ రోజు బ్లాక్ ఫంగస్ కేసు కూడ నమో దయినట్లు సమాచారం , గ్రామపంచాయతీ అధికారు లు,మండల అధికారులు ఇదేమీ గమనించకుండా అనుమతులు ఎలా ఇస్తున్నారు, అసలు వీరికి అనుమతులు ఎవరు ఇస్తున్నారు?, ఇలా అనుమతులు ఇవ్వడం వలన గ్రామంలో కేసులు పెరుగుతాయి అని,ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు,మండ లంలోని అధికారులు ఇలా విచ్చలవిడిగా డీజే లకు అనుమతి ఇస్తే కరోనా కేసులు గ్రామంలో ఇంకా చాలా వరకు పెరుగుతాయి అని గ్రామ ప్రజలు ఆవేదన చెందుతున్నారు.

## ప్రజాసంక్షేమమే వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వ ధ్యేయం: వైఎస్ఆర్ సీపీ నాయకులు

జగ్గయ్యపేట30మే( ప్రజాపాలన)రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం రెండు కళ్ళుగా గౌరవ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సుపరిపాలన రెం డేళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం జగ్గయ్యపేట పట్టణ వైఎస్ఆర్ సీపీ ఆధ్వర్యంలో పట్టణం లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ జెండాను నాయకులు ఆవిష్కరించారు. అనంతరం కేకు ను కట్ చేసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షులు తన్నీరు నాగేశ్వరరావు, జగ్గయ్యపేట పట్టణ అధ్యక్ష, కార్య దర్శులు చౌడవరపు జగదీష్, తుమ్మల ప్రభాకర్, మం డల పార్టీ అధ్యక్షుడు చిలుకూరి శ్రీనివాసరావు, ప్రభు త్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కతారి హరి బాబు, పఠాన్ అక్బర్ ఖాన్, షేక్ జుబేర్, పఠాన్ ఫిరోజ్ ఖాన్, ఆవాల భవానీ ప్రసాద్, సామినేని రాము, తు మ్మేపల్లి నరేంద్ర, మారిశెట్టి కోటేశ్వరరావు, అబ్దుల్ ర జాక్, మహమ్మద్ జాన్ బాషా, కృష్ణమూర్తి, బాల స్వా మి, సోమవరపు బాబు, బాలకోటి తదితరులు పాల్గొ న్నారు.





## ఎమ్మెల్యే గోపిరెడ్డి పై చౌకబారు విమర్శలు మానుకోవాలి

నరసరావుపేట,మే 30, ప్రజాపాలన ప్రతినిధి: ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పై చౌకబారు విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమని రొంపిచర్ల మండలం జడ్పిటిసి అభ్యర్థి పిల్లి ఓబుల్ రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ పచ్చవ రవి అన్నారు.ఆదివారం వైస్సార్సీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజకీయ పరిపక్వత లేని తెలుగుదేశం పార్టీ నరసరావుపేట నియోజవర్గ ఇన్చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పై చౌకబారు విమర్శలు చేయటాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రొంపిచర్ల మండలం జడ్పిటిసి అభ్యర్థి పిల్లి ఓబుల్ రెడ్డి మండల కన్వీనర్ పచ్చవ రవి రొంపిచర్ల మండలం ఎస్సీ సెల్ కన్వీనర్ గుండాల వెంకటేష్ మాజీ కౌన్సిలర్ కారుమంచి మీరావలి 14 వ వార్డు ఇంచార్జ్ తలారి నాని తదితరులు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని సాక్షాత్తు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చం నాయుడు విమర్శలు చేస్తుండగా చదలవాడ అరవింద్ బాబు వెనకేసుకు రావడం తన అసమర్థతను తెలియజేస్తున్నారు. చదలవాడ అరవింద్ బాబు గత అసెంబ్లీ ఎన్నికల్లో సీటు ఇప్పించిన రాజకీయ గురువు బామ్మర్ది దాసరి రాజా మాస్టర్ తెలుగుదేశం పార్టీలో జరుగుతున్న రాజకీయ సంక్షోభం గురించి విమర్శలు చేసిన పట్టించుకోకుండా సమర్థించే విధంగా మాట్లాడటం తన రాజకీయ అపరిపక్వత ఆలోచన తెలియజేస్తుందని విమర్శలు చేశారు. ప్రతి గ్రామంలో రెండు కోట్ల రూపాయలు విలువ చేసే అభివృద్ధి పనులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో జరుగుతుంటే గుర్తించలేని చదలవాడ అరవింద్ బాబు ఇప్పటికైనా చౌకబారు విమర్శలు చేయటం మానుకోకపోతే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

## దారి మళ్ళిన రేషన్ బియ్యం పట్టివేత



పొన్నూరు,మే 30, ప్రజాపాలన ప్రతినిధి: పొన్నూరు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మాచవరం గ్రామం రైల్వే గేట్ సమీపంలో మాచవరం నుండి ములుకుదురు వైపు రేషన్ బియ్యం బస్తాలు వేసుకుని ఒక ఆటో వస్తుందన్న సమాచారం మేరకు పొన్నూరు రూరల్ ఎస్సై భాగ్య రాజు,ఏ ఎస్సై నాగార్జున శనివారం సాయంత్రం హుటాహుటిన వెళ్లి ఆటోను డ్రైవర్ ను అదుపులోకి తీసుకున్నారు. ఆటో ని చెక్ చేయగా ఆటో లో పది ప్లాస్టిక్ సంచులు రేషన్ బియ్యం ఉన్నాయి. ఒక్కొక్క ప్లాస్టిక్ సంచి లో సుమారు 40 కేజీల రేషన్ బియ్యం తో మొత్తం నాలుగు క్వింటాల బియ్యం ను ఆటోను ఎస్సై స్వాధీనపరచుకొని ఆటో డ్రైవర్ మన్నెం గోపి ( 26) (దమ్మన వారి పాలెం కర్లపాలెం మండలం) అను అతనిపై కేసు నమోదు చేశారు. ఈ కార్యక్రమం లో ఏ ఎస్సై నాగార్జున సిబ్బంది పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎస్ఐ భాగ్యరాజు మాట్లాడుతూ పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం పక్కదారి పట్టించడం నేరం కాబట్టి ఇటువంటి నేరములు చేయకూడదని హెచ్చరించారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ



పొన్నూరు,మే 30, ప్రజాపాలన ప్రతినిధి: సంక్షేమ పథకాలకు సంతకానికి రెండేళ్లు సందర్భంగా పొన్నూరు శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్య స్థానిక వై ఎస్ ఆర్ సి పి కార్యాలయంలో ఆదివారం లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు. పొన్నూరు పట్టణ, మండల పరిధిలోని 68 కుటుంబాలకు చెందిన లబ్దిదారులకు రూ. 12.63 లక్షలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయా కుటుంబాల వారు హర్షం వ్యక్తం చేశారు. లబ్ధిదారులకు చెక్కులను అందిస్తూ ఎమ్మెల్యే వారి క్షేమ సమాచారం అడిగి తెలుసుకున్నారు.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. దేశంలో మరి ఏ రాష్ట్రంలో జరగనంత అభివృద్ధి, సంక్షేమం మన రాష్ట్రంలో జరిగిందని చెప్పారు. తొలుత పార్టీ కార్యాలయంలో పార్టీ జండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ స్థానిక నాయకులు బోనిగల వేణు ప్రసాద్, కోటా శ్రీనివాసరావు, వడ్రాణం ప్రసాదరావు, షేక్ నాజర్, బోయిన శివ నాగరాజు, కొల్లేరు శ్రీనివాసరావు, మూకీరి అనిల్ కుమారి,షేక్ సూఫీయా తదితరులు పాల్గొన్నారు.

## 1200 వందల లీటర్ల బెల్లం ఊట ధ్వంసం:ఎస్సై కె.రాజశేఖర్



బెల్లంకొండ (ప్రజా పాలన) మండలంలోని మన్నె సుల్తాన్ పాలెం గ్రామ శివారు అటవీ ప్రాంతంలో అందిన సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించగా నాటు సారాయి కాయడానికి సిద్ధంగా ఉంచిన నాలుగు డ్రమ్ముల సుమారుగా 1200 లీటర్ల బెల్లం ధ్వంసం చేసినట్టు స్థానిక ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు రాజశేఖర్ మాట్లాడుతూ మండలంలో నాటుసారా కాసిన అమ్మిన తెలంగాణ మద్యం తెచ్చిన అమ్మిన పిడిఎఫ్ రైస్ పట్టుబడ్డ అలాంటి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు వారు హెచ్చరించారు ఈ దాడుల్లో సిబ్బంది పాల్గొన్నారు

# సంక్షేమ పథకాలకు పెద్ద పీట:ఎమ్మెల్యే కిలారి

పొన్నూరు, ప్రజా పాలన ప్రతినిధి: పొన్నూరు నియోజకవర్గంలో ఇప్పటివరకు జరిగిన పరిపాలన లో సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలులో పెద్దపీట వేసి ముందుకు సాగుతున్నామని స్థానిక శాసనసభ్యుడు కిలారి వెంకట రోశయ్య అన్నారు. ఆదివారం స్థానిక వైకాపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల్లో ప్రజాలకిచిన హామీలలో ఈ రెండేళ్ల పాలనలో చాలా వరకు పరిష్కరించామని చెప్పారు. వాటిల్లో ముఖ్యంగా పొన్నూరు సెంటరు లో బస్ షెల్టర్,నిడుబ్రోలు పెద్దన్న చెరువు అభివృద్ధి, రోడ్లు డ్రెయిన్ల నిర్మాణాలు,పాఠశాలలు అభివృద్ధి, సాగునీరు త్రాగునీరు క్రమ




బద్దీకరణ పనులు ఉన్నాయన్నారు.పట్టణంలో మెయిన్ రోడ్డు వెడల్పు చేబ్రోలు వద్ద కొమ్మమూరి కెనాల్ మీద వంతెన నిర్మాణ పనులు ఇంకా పెండింగులో ఉన్నాయని వచ్చే ఎన్నికల లోపు వాటిని కూడా పూర్తి చేసి తీరుతామని హామీ ఇచ్చారు. పేదలందరికి ఇండ్ల స్థలాల పట్టాలు



ఇచ్చామన్నారు.పట్టణ పరిధిలోను గ్రామాల్లో ను కొత్తగా ఎవరైనా దరఖాస్తు చేసుకుంటే వారికి కూడా ఇండ్ల పట్టాలు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అంతేగాక అందరికీ ఇండ్లు నిర్మించి ఇస్తుందన్నారు.పార్టీ రెండేళ్ల పరిపాలన ముగిసిన సందర్భంగా తొలుత కార్యాలయంలో జండాను ఆవిష్కరించారు. ఆనందోత్సాహాలతో మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సమావేశంలో మార్కెట్ యార్డు చైర్మన్ బోనిగల వేణుప్రసాద్, కోటా శ్రీనివాసరావు, వడ్రాణం ప్రసాదరావు, కొల్లేరు శ్రీనివాసరావు, బోయిన శివనాగరాజు,ఆకుల వెంకటేశ్వరరావు, షేక్ నాజర్, మూకీరి అనిల్ కుమారి,షేక్ సూఫీయా, తదితరులు పాల్గొన్నారు.

# కళ్ళకి కమ్ముకున్న పచ్చ పొరలు తొలగించి చూస్తే అభివృద్ధి కనబడుతుంది

## అరవిందబాబు:నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

నరసరావుపేట, మే 30, ప్రజాపాలన ప్రతినిధి: కళ్ళకి కమ్ముకొన్న పచ్చ పొరలు తొలగించి చూస్తే మేము చేస్తున్న అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలు కనపడతాయి ''బాబు''అని నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఆదివారం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వైపీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పట్టణంలోని 29 ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్ధుల కనీస అవసరాలకు తగ్గట్టు టాయిలెట్స్ , త్రాగునీటి సౌకర్యం లాంటి వసతులు కల్పించిన విషయం , తర్వాత నాడు నేడు పథకం ద్వారా ప్రయివేటు పాఠశాలలకు ధీటైన నిర్మాణాలతో నియోజక వర్గంలోని అన్ని పాఠశాలలు అభివృద్ధి చేసిన విషయం మీకు కనపడకపోవచ్చు . పట్టణ ప్రజలకు కనపడుతుందని అన్నారు.కిరణ కుమార్ రెడ్డి హయాంలో సాంక్షన్ అయిన జె ఎన్ టి యు ని మీరు సాధించినట్టు గొప్పలు చెప్పుకుంటున్నారు .సరికదా 2014 నుండి 2019 వరకు మీ పార్టీ అధికారంలో ఉన్న ఐదేళ్ల రూపాయి కేటాయించకుండా అద్దె భవనాల్లో నడిపిన జె ఎన్ టి యు కళాశాల నిర్మాణం కోసం 120 కోట్లు కేటాయించడమే కాకుండా ఈ ఆర్థిక సంవత్సరానికి గాను 80 కోట్ల మేర పనులు చేపట్టిన విషయం ఏనాడూ క్షేత్రస్థాయిలో ఏమి జరుగుతుందో తెలుసుకోకుండా విమర్శలు చేసి అభాసుపాలయ్యే మీకు తెలీదు కానీ పేట ప్రజలకు తెలుసునాని అన్నారు.జిల్లా స్కిల్ డెవలప్మెంట్ కాలేజ్ నరసరావుపేటలో ఏర్పాటు చేయటానికి అనుమతులు లభించాయన్న విషయం మీకు తెలీదు . నరసరావుపేటలో ఆటోనగర్ నిర్మాణానికి అన్ని అనుమతులు సాధించి కార్యాచరణ దిశగా సాగుతున్న విషయం నియోజక వర్గం మొత్తం తెలుసు కానీ మీకు తెలీదా . రొంపిచెర్ల మండలం నందు కేంద్రీయ విద్యాలయ స్థాపనకు ప్రాథమిక నివేదిక అందించటం అతి త్వరలో అన్ని రకాల అనుమతులతో నూతన కెవి సాంక్షన్ కాబడుతోంది.నియోజకవర్గంలో సొంత ఇల్లు లేని సామాన్యులకు 20,661 మందికి అభివృద్ధి చేసిన ఇళ్ల స్థలాలు ఇచ్చిన విషయం మీకు తెలియకపోయినా లబ్ధిదారులకు తెలుసు అరవిందబాబు. %చీూదీూ=ణ% వారి ద్వారా 2014 లో సాంక్షన్ అయిన ఏరియా ఆసుపత్రిని కాలం వెళ్లదీస్తూ 2019 వరకు నిర్మాణం చేపట్టి ఎన్నికల సమయంలో హడావుడిగా రాత్రికి రాత్రి ప్రారంభించారు. కానీ నేను అధికారంలోకి వచ్చిన వెంటనే జిల్లా ఆస్పత్రిగా అప్గ్రేడ్ చేయించటమే కాక టీడీపీ హయాంలో అసంపూర్తిగా నిర్మించి తీవ్ర అవినీతి ఆరోపణల మధ్య పలు నిర్మాణాలు చేయకుండా వదిలేసిన వైద్యశాలను కోవిడ్ విపత్కర పరిస్థితుల్లో యుద్ధప్రాతిపదికన 6.5 కోట్లతో నిర్మాణం పూర్తి చేసి అత్యంత ఆధునిక వైద్య పరికరాలతో , పూర్తి స్థాయి సిబ్బందిని కేటాయింపజేసుకొని పల్నాడు ప్రాంతంలో వేల మంది కరోనా పేషంట్స్ కి వైద్యం అందించే విధంగా తీర్చిదిద్దిన విషయం మీకు తప్ప రాష్ట్రం మొత్తానికి తెలుసు నాని అన్నారు.నరసరావుపేట చేజర్ల , కోటప్పకొండ నరసరావుపేట రహదారుల్ని డబుల్ రోడ్స్ గా అప్గ్రేడ్ చేస్తుండటంతో పాటు , నియోజక వర్గంలో పలు రహదారులు విస్తరణ పనులు చేపట్టిన విషయం మీకు మాత్రమే కనపడదా.రాజకీయాలకతీతంగా చేపట్టిన పలు సంక్షేమ పథకాల ద్వారా నరసరావుపేటతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడిన విషయం మీ టీడీపీ నాయకులకు కనపడకపోవచ్చు కానీ ఓట్లేసి వైసీపీని గెలిపించుకొన్న ప్రజలకు కనపడుతుంది అని అన్నారు.ఇహ మీ టీడీపీ హయాంలో నరసరావుపేటలో చేసిన అభివృద్ధి గురించి చెబుతాం అంటారా ? ఏమిటి మీరు చేసిన అభివృద్ధి ?. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో స్వచ్ఛ భారత్ పథకం కింద కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మించిన మరుగుదొడ్ల నిధుల్లో కూడా ఒక్కో



లబ్దిదారుడి నుండి 4 వేల చొప్పున వసూలు చేసిన నరసరావుపేట టీడీపీ ఇంచార్జ్ గురించి రాష్ట్రం మొత్తం కథలు కథలుగా చెప్పుకొందిలేండి అది మీకు తెలియదా.ఇళ్ల స్థలాల నుండి అపార్టుమెంట్లు వరకూ నియోజక వర్గ పరిధిలో ఏ రియల్ ఎస్టేట్ లావాదేవీలు జరిగినా వాటిలో జోక్యం చేసుకొని వందల కోట్లు వసూలు చేసి రాజధాని ప్రాంతం సహా రెండు తెలుగు రాష్ట్రాల పరిధిలో పదుల కొద్దీ ఎకరాల భూమి పోగేసినది మీ పార్టీ నేతలు కాదా ?లిచివరికి టీటీడీ వేద పాఠశాల , కాళహస్తి పిడుగురాళ్ల రైల్వే లైన్స్ నిర్మిస్తున్న కాంట్రాక్టర్లని లంచాల కోసం వేధించి దాడులు చేసి పత్రికలకెక్కింది మీ పార్టీ నాయకులే సుమా .లి గత టీడీపీ హయాంలో నరసరావుపేట లో ఎన్ని అపార్ట్మెంట్ లు అర్ధాంతరంగా ఆగిపోయాయో అందరికి తెలుసు. నేడు దాదాపు 120 అపార్టుమెంట్లు ఏ భయం లేకుండా నిర్మిస్తున్నారు అంటే మా పరిపాలన ఎంత పారదర్శకంగా ఉందో అర్థం చేసుకోండి. అమూల్ చిల్లింగ్ సెంటర్స్, గ్రామ సచివాలయ భవనాలు, రైతు భరోసా కేంద్రాలు, అంగన్వాడీ కేంద్రాలు, హెల్త్ క్లీనిక్ ఇన్ని రకాల భవనాలు ప్రతి గ్రామంలో నిర్మిస్తుంటే మీ కళ్ళు కి ఏమైనట్టు ...ఇంత అభివృద్ధి కనిపించటం లేదా?లి

నరసరావుపేట మునిసిపాలిటీ కు సంబంధించి దాదాపు 17.94 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. ఓవర్ హెడ్ రెజర్వాయిర్ లు, 8 కిలో మీటర్ల మేర కుళాయి కనెక్షన్లు,సీసీ రోడ్లు మొదలగునవి నిర్మించాం అది తెలియదా.నరసరావుపేట పరిసర ప్రాంత ప్రజలకు కుళాయి కనెక్షన్లు ఇస్తున్నాం. డంపింగ్ యార్డ్ ను వేరే చోటుకి తరలిస్తున్నాం. అభివృద్ధి అంటే ఇది అభివృద్ధి చూసి నేర్చుకోవాలని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

### జ్యోతుల ప్రకాష్ సేవాకార్యక్రమాలు అందరికీ ఆదర్శప్రాయం



చీరాల(ఒంగోలు) : కరోనా కష్టకాలంలో ఆకలి బాధలతో అల్లాడుతున్న, యాచకులకుసైతం భోజనంప్యాకేట్స్‌ను అందించి, వారి ఆకలిబాధలను తీర్చి జ్యోతుల ప్రకాష్ స్వచ్ఛందసేవాకార్యక్రమాలు, అందరికీ ఆదర్శప్రాయం అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనేత, క్రిస్టల్ హోండా అధినేత కంకట శివప్రసాద్ అన్నారు.మానవసేవే..మాధవ సేవ అనే నినాదంతో కొవిడ్ విపత్కర సమయంలో ఆకలి భాదలతో అల్లాడుతున్న యాచకులకు సైతం ఒక్క పూట భోజనం ప్యాకేట్స్ ను అందించి, వారి ఆకలి భాదలను తీర్చి వైయస్సార్ సిపి కార్యకర్త జ్యోతుల ప్రకాష్ మానవత్వాన్ని చాటుకుంటున్నారు. జ్యోతుల ప్రకాష్ చీరాల పట్టణంలోని పురవీధులల్లోగల నిరుపేదలు,బిక్షాటన చేసే వారికి సైతం 80 మందికి భోజనం ప్యాకేట్స్ పంపిణి చేశారు.ఈసందర్భంగా జ్యోతుల ప్రకాష్ మాట్లాడుతూ, పది రోజులుగా ప్రతి రోజు క్రమం తప్పకుండా అన్నదానం చేయడం జరుగుతుందని,పేదల ఆకలి తీర్చడమై తన లక్ష్యమని ,ఈ లాక్ డౌన్ సమయంలో ఆకలితో భాదపడకుడదనే ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని,నాకు ఉన్నదానిలో సేవ చేస్తున్నానని,మరికొందరు ముందుకు వచ్చి ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయాలని కోరుకుంటున్నానని, తేలిపారు.యాచకులకు భోజనం ప్యాకేట్స్ ను అందించి, వారి ఆకలిని తీర్చి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త జ్యోతుల ప్రకాష్, మానవత్వాన్ని చాటుకుంటున్నారని, చీరాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మార్పు గ్రిగోరి అన్నారు. గత పది రోజులుగా చీరాల పట్టణంలోని పురవీధులలో నిరుపేదలు, బిక్షాటన చేసే వారిని గుర్తించి మరీ, ప్రకాశ్ భోజనం ప్యాకేట్స్ అందజేస్తున్నారని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో మార్కేట్ యార్డ్ కమిటి చైర్మన్ మార్పు గ్రేగోరి, క్రిస్టల్ హోండా అధినేత కంకట.శివప్రసాద్, పైడి రాజేష్, వినకొంట ఆంజనేయులు, బొనిగల సంసోన్, దివన బాబు, యస్.బి.ఐ దేవరపల్లి దిలీప్ కుమార్ పాల్గొన్నారు.

### 30 రోజులుగా అనాదలకు భోజనాలు పంపిణీ



నరసరావుపేట. ప్రజాపాలన: నరసరావుపేటలో అన్నదాన కార్యక్రమం నేటికీ 30 వ రోజు ఈ సందర్భంగా మేక శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర వైఎస్ఆర్ సీపీ నాయకులు మాట్లాడుతూ వృద్ధులకు అనాధలకు యాచకులకు భోజనాలు పంపిణీ చేయటం చాలా సంతోషంగా ఉంది భోజనాలు పంపిణీ చేసేటప్పుడు అనాధలు యాచకులు వృద్ధులు పేదవాళ్ళు వాళ్ళ కళ్ళల్లో ఆనందం చూసి చాలా సంతోషం గా ఉందని అన్నారు. ఈ కరోనా మహమ్మారి వల్ల ప్రభుత్వ విధించిన లాక్ డౌన్ వల్ల ఎవరో అర్ద ఆకలితో ఉండకూడదని ఉద్దేశం తోటి ఈ భోజనం పంపిణీ కార్యక్రమం చేపట్టాం ఎప్పుడైనా ఎక్కడైనా పేదలకి కష్టం అంటే ముందు నేను ఉంటాను నాకు చేతనైన సహాయం చేస్తాను గత ముందు లాక్ డౌన్ లో భోజనం పంపిణీ చేశాం ఈ లాక్ డౌన్ లో భోజనం పంపిణీ చేశాం ఇంకా భవిష్యత్తులో ఎన్ని కష్టాలు వచ్చినా ధైర్యంగా ఎదుర్కొందాం అదేవిధంగా ఈ కరుణ మహమ్మారి చాలామంది చనిపోవడం జరిగింది వాళ్ళందరికీ నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను ఇప్పటికైనా ప్రజలందరూ ఇంట్లోనే ఉండండి మాస్క్ పెట్టుకోండి శానిటైజర్ వాడండి ఈ కరోనా నీ ధైర్యంగా ఎదుర్కొందాం కుందాం అని మేక శ్రీనివాస్ రెడ్డి యూత్ నవీన్ చంద్రశేఖర్, వెంకట్ అన్నారు.

### ఎమ్మెల్యే రోశయ్య పరామర్శ.

పొన్నూరు, ప్రజాపాలన ప్రతినిధి: పలువురు వైసీపీ నేతలను ఎమ్మెల్యే రోశయ్య ఆదివారం పరామర్శించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం నాయకులు బొద్దులురి రంగారావు అనారోగ్యంతో కొంతకాలంగా బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రోశయ్య ఆయన ఇంటికి వెళ్ళి ఆరోగ్య పరిస్థితిని ఆరా తీశారు. త్వరగా కోలుకోవాలని



ఆకాక్షించారు. అనంతరం వైసీపీ నేత ప్రతాప్ తల్లి మృతి చెందగా, ఆయన గృహానికి చేరుకొని ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే వెంట వైసీపీ నాయకులు నాజర్, గేరా సంజయ్ తదితరులు ఉన్నారు.

### మండలంలో తొలి బ్లాక్ ఫంగస్ కేసు

పెనుగంచిప్రోలు30మే(ప్రజాపాలన)మండలంలోని నవాబుపేట గ్రామంలో తొలి బ్లాక్ ఫంగస్ కేసు నమో దు అయినది, గ్రామానికి చెందిన ఒక మహిళకు బ్లాక్ ఫంగస్ లక్షణాలు ఉండటంతో, గ్రామంలోని ఏఎన్ఎం విజయవాడ పంపించగా వైద్యులు బ్లాక్ ఫంగస్ కేసే నని నిర్ధారణ చేసి, ఈరోజు విజయవాడ ప్రభుత్వ ఆ స్పత్రిలో అడ్మిట్ చేసుకున్నారు.

### వై.యస్.జగన్ ప్రజాపాలనకు రెండేళ్లు

**దేశమంతా వై.యన్.జగన్ వైపు చూస్తుంది :ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు**



నందిగామ మే 30 ప్రజాపాలన:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ము ఖ్యమంత్రిగా వైయస్ జగన్ మోహన్ రెడ్డి పదవీ బా ధ్యతలు చేపట్టి రెండేళ్లు పూర్తయి ,మూడో ఏడాది లో కి అడుగుపెడుతున్న సందర్భంగా నందిగామ పట్ట ణంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఘనంగా వేడుకలు నిర్వహించారు.ముందుగా మహా నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి శాసనసభ్యు డు డా"మొండితోక జగన్ మోహన్ రావు పూలమా లలు వేసి ఘన నివాళులు అర్పించి ,కార్యాలయ ఆ వరణలో పార్టీ పతాకాన్ని ఎగరవేశారు ,అనంతరం పార్టీ కార్యాలయంలో నాయకులు– కార్యకర్తలతో కలి సి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ సంద ర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ వైయస్ జగన్ ప్రజల కు ఇచ్చిన ప్రతి మాటను ,హామీలను నెరవేర్చి ము ఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన రెండేళ్ల కా లం లోనే మంచి ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకున్నారని ,ఈ రెండేళ్లలో అమలు చేసిన పథకాలు, కార్యక్ర మా లతో ప్రజల గుండెల్లో వైయస్ జగన్ చెరగని ముద్ర వేసుకున్నారన్నారు.ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### కరణం యుత్ అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



వేటపాలెం, మే 30, ప్రజాపాలన ప్రతినిధి: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తియైన సందర్భంగా వైకాపా నాయకుడు కరణం వెంకటేష్ యుత్ అధ్వర్యంలో ఆదివారం రైల్వే స్టేషన్ పరిధిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైకాపా నాయకుడు అందె కృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డి రెండు సంవత్సరాల పాలనలో గ్రామా స్వరాజ్యం ఏర్పడిందని, అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ ఖాదర్ హుసేన్, జార్జ్ శ్యాముల్, అందె రాజేష్, వెంకటేశ్వర్లు, ప్రసాద్ రెడ్డి తదితర వైకాపా నాయకులు పాల్గొన్నారు.

### 11వ ఫీవర్ సర్వేను పరిశీలించిన సచివాలయ కార్యదర్శి



వేటపాలెం, మే 30, ప్రజాపాలన ప్రతినిధి: 11వ దశ ఫీవర్ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని వేటపాలెం 3వ సచివాలయ కార్యదర్శి పి రాజేశ్వరి అన్నారు. ఈ సందర్భంగా తమ సచివాలయ పరిధిలోని వివిధ ప్రాంతాలలో ఆదివారం నిర్వహిస్తున్న చివరి దశ ఫీవర్ సర్వేను పరిశీలించడం జరిగిందన్నారు. వాలంటీర్లను, ఆశావర్కర్ లతో కలిసి ఇంటింటికి తిరిగి దగ్గు, జ్వరం, జలుబు, సీజనల్ వ్యాధుల గురించి తెలుసుకుని వారి వివరాలను ఫీవర్ సర్వే యాప్ లో నమోదు చేసి, అవసరమైన వారికి మందులు అందజేయడం జరిగిందన్నారు. అలాగే పాజిటివ్ వచ్చి హోమ్ క్వారంటైన్ లో చికిత్స తీసికొంటున్న వారి పరిస్థితులను వాకబు చేశామన్నారు. ప్రతి ఒక్కరు మాస్కు ధరించాలని, పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత, భౌతిక దూరం పాటిస్తూ తమ పనులు నిర్వహించుకోవాలని సూచించామన్నారు. ఈ సర్వేలో ఏఎన్ఎం కె బేబి సుసన్నా, వాలంటీర్ షేక్ షహీన బేగం, ఆశా వర్కర్ కస్తూరి తదితరులు పాల్గొన్నారు.

### సిఎంగా జగన్ బాధ్యతలు చేపట్టి

### 2సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వేడుకలు



మాచర్ల (ప్రజా పాలన ప్రతినిధి) :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మాచర్ల పట్టణంలోని వైఎస్సార్సీపీ క్యాంపు కార్యాలయంలో కేక్ కటింగ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాచర్ల శాసనసభ్యులు ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, రాష్ట్ర వైయస్సార్ యువజన ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి మరియు మాచర్ల మున్సిపల్ చైర్మన్ తురక కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ వైఖరి తెలుగు ప్రజలకు న్యాయం చేస్తుందా...?



ప్రత్యేక హోదా ముగిసిన అధ్యాయం అని ఎద్దేవా చేస్తూ హోదా తిరస్కరించి, విభజన హామీలను అమలు చేయని బిజెపి ని తప్పు పట్టకపోవడమేమిటి? ఈ అంశాలపై 2018 నుండి 2019 ఎన్నికల్లో సైతం తాము చేసిన విమర్శలు, విద్యార్థులతో సహా వివిధ తరగతులవారీ, ప్రాంతాలవారీ సమీకరణల్లో కేంద్రాన్ని ఆనాడు నిలదీసిన టిడిపి నేతలకు ఇప్పుడేమైందన్నది సామాన్యుల ప్రశ్న. హోదా సాధన విషయంలో వైసిపి, ముఖ్యమంత్రి ప్రయత్నాల్లో లోపాలను ప్రతిపక్షం తప్పక ఎండగట్టాల్సిందే. అయితే, అసలు దోషిని వదిలేసి ఇలా విమర్శలు చేస్తే వారి చిత్తశుద్ధిని ప్రజలు విశ్వసించరు. కేంద్ర ప్రభుత్వ నిరంకుశత్వానికి వ్యతిరేకంగా తెలుగు ప్రజల ఆత్మగౌరవ పరిరక్షణా నినాదంతో భారత రాజకీయ యవనికపై కొంగొత్త చరిత్రను సృష్టించిన నందమూరి తారకరామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ తన దిశను మార్చుకుంటోందా? తెలుగు ప్రజల హక్కులకోసం కేంద్రంపై తెగబడి పోరాడిన ఆ పార్టీయేనా ఇది? రాష్ట్రానికి ప్రత్యేక హోదాను తిరస్కరించి, విభజన హామీలను అటకెక్కించిన బిజెపిని పల్లెత్తుమాట అనలేదెందుకు? కోవిడ్ మహమ్మారి కట్టడిలో మోడీ ప్రభుత్వం అన్ని విధాలా విఫలమైందని అంతర్జాతీయ మీడియాతో సహా అందరూ ఘోషిస్తున్నా టిడిపి ఆ ఊసే ఎత్తలేదెందుకని? మోడీ సర్కారు తెచ్చిన మూడు నల్ల వ్యవసాయ చట్టాలకు మొదట్లో మద్దతునిచ్చింది. కాని, వాటికి వ్యతిరేకంగా దేశమంతటా అన్నదాతలు ఆరు నెలలుగా ఆందోళనా పోరాటాలు సాగిస్తుంటే తన వైఖరిని పునరాలోచించుకోవాలని అనిపించలేదా? బిజెపి సాగిస్తున్న మత విద్వేష రాజకీయాలను, గో గూండాల అఘాయిత్యాలను సెక్యులర్ పార్టీగా చెప్పుకొనే టిడిపి ఖండించలేదు సరికదా కనీసం లౌకిక రాజ్యాంగ విలువలకు కట్టుబడి వ్యవహరిస్తానని మాటవరసకైనా అనలేదు. మే 27,28 తేదీల్లో జరిగిన మహానాడు తీర్మానాలు, నేతల ప్రసంగాలు పరిశీలించినవారికి ఇలాంటి పలు సందేహాలు కలుగుతాయి.

**మోడీ సర్కారు వైఫల్యం కనపడదా ?**

మహానాడులో తొలిరోజు ''కోవిడ్ కట్టడిలో తీవ్ర వైఫల్యాలు-తలకిందులైన కుటుంబ ఆదాయం'' తీర్మానాన్ని ప్రవేశపెట్టడం ప్రజల తక్షణ సమస్యపై శ్రద్ధకు నిదర్శనంగా భావించవచ్చు. 'పాజిటివ్ కేసులు, మరణాలు సహా ప్రతి విషయంలో తప్పుడు లెక్కలు చూపుతున్నారన్నారు. కరోనా తొలి రోజు నుండి కూడా ప్రజల్ని మభ్యపెడుతున్నారు, ఆస్పత్రుల్లో వైద్యం అందించలేకపోవడం ప్రభుత్వ వైఫల్యం కాదా?' అని ప్రతిపక్షం ప్రశ్నించడం సబబే! తిరుపతి రుయా ఆసుపత్రితో సహా హిందూపురం, విజయనగరం తదితర ఆసుపత్రుల్లో ఆక్సిజన్ కొరత కారణంగా సంభవించిన మరణాలకు రాష్ట్ర ప్రభుత్వాన్ని దోషిగా నిలపవచ్చు. అయితే, కోవిడ్ మహమ్మారి అదుపునకు అవసరమైన చర్యలు చేపట్టకపోవడమేకాక ముందస్తు నోటీసు లేకుండా లాక్‌డౌన్‌తో దేశాన్ని అతలాకుతలం చేయడం మొదలు మందులు, ఆక్సిజన్, అత్యంత కీలకమైన వ్యాక్సిన్ ఉత్పత్తి, పంపిణీ వరకూ అన్నిటా విఫలమైన మోడీ సర్కారుపై ఒక్క విమర్శ కూడా లేకపోవడం దారుణం.

**గురివింద చందం కాదా !**

రాష్ట్రంలో స్టేట్ టెర్రరిజం నడుస్తోందని, ప్రభుత్వ తప్పిదాలపై ఎవరు మాట్లాడితే వారి నోరు మూయించే ప్రయత్నం పోలీసులతో చేస్తున్నారని టిడిపి అధినేత చంద్రబాబునాయుడు విమర్శించారు. ప్రభుత్వ చర్యలను న్యాయస్థానాలు కూడా తప్పుపట్టాయని, కోర్టులను కూడా ప్రభుత్వం బెదిరిస్తుంటే ప్రజాస్వామ్యం ఎక్కడ ఉంది? రాష్ట్రంలో వాక్ స్వాతంత్ర్యం ఉందా? అని ప్రశ్నించారు. అయితే, ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రతిపక్షాలపై ముఖ్యంగా ప్రజల సమస్యలను ఎలుగెత్తే వామపక్షాలపై సాగించిన నిర్బంధాన్ని మరిచినట్టున్నారు. అది టిడిపి లేక వైసిపి అధికారంలో ఏ పార్టీ వున్నా ప్రజాందోళనల విషయంలో పోలీసుల వైఖరి ఒకేలా వున్నమాట నిజం. ప్రస్తుత ప్రభుత్వ అప్రజాస్వామిక పోకడలను నిర్ద్వంద్వంగా ఖండించాల్సిందే. అయితే, గతంలో జరిగిన తప్పులపై ఆత్మవిమర్శ చేసుకుంటేనే నిజాయతీగా వుంటుంది.

**అసలు దోషిని వదిలేసి.....**

ప్రత్యేక హోదాను ఎప్పుడు సాధిస్తారో జగన్‌మోహన్‌రెడ్డి సమాధానం చెప్పాలని మరో తీర్మానంలో టిడిపి డిమాండ్ చేసింది. హోదా, విభజన హామీల అమలుపై శ్వేతపత్రం విడుదల చేయాలంటూ చేసిన తీర్మానంలో కేసుల మాఫీ కోసం జగన్ రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టారని విమర్శించింది. సి.ఎం తో పాటు వైసిపి ఎంపీలు రాజీనామా చేయాలని కూడా టిడిపి నేతలు డిమాండ్ చేశారు. ప్రత్యేక హోదా ముగిసిన అధ్యాయం అని ఎద్దేవా చేస్తూ హోదా తిరస్కరించి, విభజన హామీలను అమలు చేయని బిజెపి ని తప్పు పట్టకపోవడమేమిటి? ఈ అంశాలపై 2018 నుండి 2019 ఎన్నికల్లో సైతం తాము చేసిన విమర్శలు, విద్యార్థులతో సహా వివిధ తరగతులవారీ, ప్రాంతాలవారీ సమీకరణల్లో కేంద్రాన్ని ఆనాడు నిలదీసిన టిడిపి నేతలకు ఇప్పుడేమైందన్నది సామాన్యుల ప్రశ్న. హోదా సాధన విషయంలో వైసిపి, ముఖ్యమంత్రి ప్రయత్నాల్లో లోపాలను ప్రతిపక్షం తప్పక ఎండగట్టాల్సిందే. అయితే, అసలు దోషిని వదిలేసి ఇలా విమర్శలు చేస్తే వారి చిత్తశుద్ధిని ప్రజలు విశ్వసించరు.

**కేంద్రానికి మోకరిల్లుతారా !**

కేంద్ర ప్రభుత్వానికి అంశాల వారీగా మద్దతునివ్వాలని, జగన్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తున్న వారిని కలుపుకొని పోరాటం సాగించాలని రాజకీయ తీర్మానాన్ని టిడిపి ఆమోదించింది. బ్యూరోక్రసీ, పోలీసులు పొలిటికల్ గేమ్‌లో ఇన్వాల్వ్ అయ్యారని, రాజ్యాంగాన్ని జగన్ కాలరాస్తున్నారని నేతలు విమర్శించారు. అధికారం, ధనార్జనే ప్రాధాన్యతగా పాలన సాగుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ తీరుపై ఒక విపక్ష పార్టీగా టిడిపి వైఖరిని అర్థం చేసుకోవచ్చు. కానీ తెలుగు ప్రజల ఆత్మగౌరవ పరిరక్షణా నినాదంతో కేంద్ర ప్రభుత్వంపై ఎదురొడ్డి పోరాడిన చరిత్రగల పార్టీ ఇలా కేంద్రానికి మోకరిల్లడమేమిటా అన్నది పలువురి సందేహం. నాటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిని అప్పటి కాంగ్రెస్ యువనేత అవమానిస్తే దానిపై ఎన్‌టిఆర్ ఎదురు తిరిగారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కిమ్మనకున్నా రామారావు తెలుగు పౌరుషాన్ని ఎలుగెత్తి చాటారు. ప్రధాని కేంద్ర నిరంకుశ విధానాలకు, ముఖ్యంగా కేంద్ర రాష్ట్ర సంబంధాల విషయంలో దేశంలోని వివిధ ప్రతిపక్ష పార్టీలను ఒక వేదిక మీదకు తీసుకురావడంలో ఎన్‌టి రామారావు పాత్ర అజరామరమైనది. అలాంటి చరిత్రగలిగిన పార్టీ ఇలా ఎందుకు చేస్తోందో !

**'విశాఖ ఉక్కు'ను మరిచారా ?**

''నత్తనడకలో సాగునీటి ప్రాజెక్టులు- కుదేలైన వ్యవసాయం'', తెలంగాణలో వ్యవసాయ సంక్షోభం-సమస్యల సుడిలో అన్నదాత", 'కొరవడిన మహిళా వికాసం', 'ఉపాధి హామీ పథకం నిర్వీర్యం-బిల్లుల పెండింగ్', ''పరిశ్రమలపై దాడులు-అమరావతి సంపద విధ్వంసం-పెరుగుతున్న నిరుద్యోగం", "అదుపులేని ధరలు-పెంచిన పన్నులు-అప్పులు" వగైరా 17 తీర్మానాలను మహానాడు ఆమోదించింది. అయితే దేశమంతటా ఆందోళనగా వున్న నల్ల వ్యవసాయ చట్టాలు, కార్మిక చట్టాలను కాలరాసి కోడ్‌లుగా మార్చిన మోడీ సర్కారు దారుణాల గురించి ప్రస్తావనే లేకపోవడం ఆశ్చర్యకరం. అన్నిటికీ మించి 'విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు' అని తెలుగువారు పోరాడి సాధించుకున్న ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరిస్తామన్న నరేంద్ర మోడీ సర్కారు తీరును ఎండగట్టకపోవడం దారుణం. ఈ అంశంపైనే ఒక ప్రత్యేక తీర్మానం చేసివుండాలి. అది కూడా మరిచారా....? మొత్తమ్మీద మహానాడు సమావేశాల్లో ఉభయ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల పైన, వారి పాలనపైన ఎక్కుపెట్టి ఈ రెండు రాష్ట్రాలకూ తీరని అన్యాయం చేస్తున్న మోడీ ప్రభుత్వాన్ని సమర్థించడం ద్వారా టిడిపి పరిస్థితి అగమ్యగోచరంగా తయారైనట్టు భావించవలసి వస్తోంది.

# చరిత్రాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన ఘనత ముఖ్యమంత్రి జగన్ కే దక్కుతుంది





చీరాల(ఒంగోలు) : ముఖ్యమంత్రి వైఎస్.జగన్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమకార్యక్రమాలుచరిత్రలో నిలిచిపోతాయని,దివంగత ముఖ్యమంత్రి.వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అందించిన సంక్షేమ పాలనను మించి, ఆయన తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన అందిస్తున్నారని, అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే, దేశంలోని ఏ ముఖ్యమంత్రి చేయలేనివిధంగా, నూటికి తొంబైఅయిదు శాతం సంక్షేమ పథకాలను అమలు చేసి, చరిత్రాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన ఘనత ముఖ్యమంత్రి జగన్ కే దక్కుతుందని చీరాల మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సిపి చీరాల నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఆమంచి కృష్ణమోహన్ అన్నారు.ప్రజా సంక్షేమం,అభివృద్దే అజెండాగా గౌరవ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో సాగిన జనరంజక పరిపాలనకు రెండేళ్లు పూర్తయిన సందర్భంగా, చీరాల నియోజకవర్గ వైఎస్సార్‌కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో, వేడుకలు ఘనంగా నిర్వహించారు.వేడుకలకు ముఖ్య అతిథిగా చీరాల మాజీఎమ్మెల్యే, వైఎస్సార్ సిపి చీరాల నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఆమంచి కృష్ణమోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరించి, దివంగత నేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తల కోలాహలం మధ్య ఆమంచి కేక్‌ను కట్ చేసి, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీకి సంబంధించిన మ్యానిఫెస్టోలోని, నవరత్నాల పథకాలను వివరించారు.ఈ సందర్భంగా ఆమంచి కృష్ణమోహన్ మాట్లాడుతూ.. 'ఆంధ్రప్రదేశ్ చరిత్ర గతిని మార్చి నేటికి రెండేళ్లు పూర్తయిందన్నారు. రాష్ట్ర స్వరూపాన్ని సీఎం జగన్ మార్చేశారన్నారు. భావితరాలు మెచ్చే విధంగా, ఏడాది పాలన సాగిందని , మేనిఫెస్టోలో పెట్టిన 90శాతం హామీలను అమలు చేసి, ప్రజలు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకున్నారన్నారు.ముఖ్యమంత్రి జగన్ విజన్ ఉన్న నేతన్నారు. సంక్షేమం అనేది వైఎస్సార్ కుటుంబానికే సాధ్యమన్నారు.ఇచ్చిన హామీలతో పాటు, ఇవ్వని హామీలను కూడా జగన్ తన పాలనలో ప్రజలకు అందించడం విశేషమన్నారు. మరో వైపు కరోనావైరస్ నియంత్రణకు సైతం ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుందన్నారు.మరో వైపు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటివద్దకే తీసుకెళ్లేలా, వాలంటరీ తో పాటుగా సచివాలయాలు అందుబాటులోకి తెచ్చి, అనేక నూతనసంస్కరణలకు, శ్రీకారం చుట్టారన్నారు. రానున్నరోజుల్లో ,మరింత అకుంఠిత దీక్షతో పాలన కొనసాగిస్తారని ఆమంచి పేర్కొన్నారు.రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే చరిత్రలో మిగిలిపోయే సువర్ణ ఘట్టాన్ని సీఎం జగన్ ఆవిష్కరించారని, చీరాల మాజీ ఎమ్మెల్యే , నియోజకవర్గ వైసిపి ఇంచార్జ్ ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. ముఖ్యమంత్రిగా జగన్ సుపరిపాలన ప్రారంభించి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా చీరాల వైసీపీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. జెండా ఆవిష్కరించిన అనంతరం మాజీ ఎమ్మెల్యే ఆమంచి మాట్లాడుతూ, దేశం మొత్తం కూడా సీఎం జగన్ పరిపాలన వైపు చూస్తోందన్నారు. ఏపీలో అమలవుతున్న పలు సంక్షేమ పథకాలను ఇతర రాష్ట్రాలవారు అనుసరిస్తున్నారన్నారు. అన్ని వర్గాలకు సమానంగా సంక్షేమ ఫలాలు అందించిన ఘనత సీఎం జగన్ కే దక్కుతుందన్నారు.కరోనా వంటి విపత్కర పరిస్థితులలో సైతం చంద్రబాబునాయుడు నీచ రాజకీయాలు చేస్తున్నారన్నారు. కరోనా వచ్చిన నాటి నుంచి చంద్రబాబు హైదరాబాద్ లోఇంటికై పరిమితమై, జూమ్ యాప్ లో ప్రత్యక్షమౌతూ, ప్రభుత్వం పై విషంగక్కుతూ ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారన్నారు. ఈ విపత్కర పరిస్థితులలో ఏ ఒక్క రోజు అయినా ప్రజల పరిస్థితి పై చంద్రబాబు ఆరా తీశారా అని ప్రశ్నించారు. చంద్రబాబులా ఇచ్చిన మాట తప్పడం జగన్‌కు అలవాటు లేదని, చంద్రబాబు గురించి ప్రజలు మర్చిపోయారన్నారు.రాబోయేరోజులలో చంద్రబాబు సైతం, లోకేష్ అసెంబ్లీ సీటు కోసం వైసీపీ కి దరఖాస్తు చేసుకోవాల్సిన పరిస్థితి వస్తుందని ఆమంచి జ్యోస్యం చెప్పేరు. ఆమంచి ఆధ్వర్యంలో వేడుకలు వైకాపానాయకులు,కార్యకర్తలలో నూతనజోష్‌ను నింపింది. కార్యక్రమంలో వైకాపానాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


ఫూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
అంబేడ్కర్ రాజనీతి మూవ్‌మెంట్ (ARM)
(A Unit of JAC Regn. No. 1047 of 2016)
Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-Ka-Pool, Hyderabad - 500 004
https://ambedkarrajaneethi.com E-mail : ambedkarrajaneethimovement@gmail.com

ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి

బహుజన మిత్రులారా !
జై భీమ్

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ 85% బహుజనుల సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి.

అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా, బహుజన సమస్యలను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటునారు. సమస్యలు అర్ధం కాని అల్పసంఖ్యాక ఆధిపత్యకులాలు ఈ దేశాన్ని ఏలుతున్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు, ఫూలే పోరాట పటిమతో బాబాసాహెబ్ డా॥ అంబేడ్కర్‌గారు రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్ధించు కుంటూ చేయి చేయి కలిపి ముందుకు సాధిద్దాం. బహుజన కులాల మధ్య అంతరాలను తొలిగించి సభ్యత్వాలను పెంపొందిస్తూ బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకొందాం.

సమ సమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది మెంబర్స్‌గా చేరడం వల్ల మన సమస్యలను మనమే పరిష్కరించుకోవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలము.

ప్రధాన ఆశయాలు

సమసమాజ స్థాపనకు ఫూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
అశయాల పట్ల అవగహన కల్పించడానికి రండి కదలి రండి.

1. బహుజన సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కారం కాకుండా పేద వాడిని ఇంకా పేదవాడుగా.... గుడిసెలను ఇంకా పూరిగుడిసెలుగా... మురికి వాడలను ఇంకా మురికి కుపాలుగా చేస్తూ.. అల్ప సంఖ్యాక ఆధిపత్య కులాలు పరిపాలిస్తున్నారు. అందువల్ల దేశాభివృద్ధి కావాలంటే సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న అత్యధిక జనాభా కలిగిన బీసీలను ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలనేది ప్రతిపాదన.
2. మహిళలను అబలలుగా ఈ సమాజం చిత్రీకరిస్తుంది. కాబట్టి అబల కాదు సబల అని నిరూపించడానికి అన్ని రంగాల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదిస్తుంది.
3. ఏ కులం సమస్యలు ఆ కులం వారికే తెలుస్తాయి. కానీ 40 లక్షల జనాభా ఉన్న కులాలు ఇంకా అసెంబ్లీ మెట్లు ఎక్కలేదు. కాబట్టి 5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి నాయకులను అసెంబ్లీకి ఎమ్మెల్యేలుగా పంపాలని ప్రతిపాదన.
4. రిజర్వేషన్ల వల్ల రాష్ట్రం నాశనం అవుతుందని కొంతమంది అల్ప సంఖ్యాకులయిన పాలక కులాల వారు బాధపడుతున్నారు. అందువల్ల భారత రత్న బాబా సాహెబ్ డా॥ బి.ఆర్. అంబేడ్కర్ గారు భారత రాజ్యంగ పీఠికలో ప్రతిపాదించిన సమానత్వ సిద్ధాంతం ప్రకారం రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ మీరెంతో మీకంత (మీ జనాభా ఎంతో మీకంత రిజర్వేషన్) అని ప్రతిపాదిస్తుంది.

ఈ ప్రతిపాదనలలో ఏ ఒక్క ప్రతిపాదనను అంగీకరించినా... వారు ప్రతి ఒక్కరూ వారి వారి కుటుంబ సభ్యులతో సహా www.ambedkarrajaneethi.com వెబ్సైట్ ద్వారా సభ్యులుగా చేరి ఆశయ సాధనకు మద్దతు తెలిపి, బహుజన ఆత్మగౌరవాన్ని పరిరక్షించుకునేందుకు రండి.. కదలి రండి...

కమిటీల నిర్మాణం

రెండు తెలుగు రాష్ట్రాలలో రాష్ట్ర, జోనల్, పార్లమెంట్, అసెంబ్లీ, మండల స్థాయిలలో కమిటీల నిర్మాణం జరుగుతుంది.
ప్రతి కమిటీలో కనీసం 21 మంది లేదా అంతకంటే ఎక్కువమంది సభ్యులుగా ఉంటారు.
అదేవిధంగా ప్రతి కమిటీలో కనీసం 7 కులాలనుండి లేదా అంతకంటే ఎక్కువ కులాల నుండి ప్రాతినిధ్యం కలిగివుంటుంది


Continue Page No. 2



## పెట్ ను ముద్దు చేస్తున్న సూపర్ స్టార్



కరోనా లాక్ డౌన్ కారణంగా సెలబ్రెటీలు అంతా కూడా ఇంటికే పరిమితం అవుతున్నారు. ఎప్పుడు బిజీగా ఉండే స్టార్స్ సూపర్ స్టార్స్ గత సంవత్సరం మాదిరిగానే గత నెల రోజులుగా ఇంటికే పరిమితం అయ్యారు. ఇంట్లో పెట్ డాగ్స్ తో లేదంటే కుటుంబ సభ్యులతో సమయంను గడుపుతూ సమయం ను గడుపుతున్నారు. మహేష్ బాబు సర్కారు వారి పాట షూటింగ్ రెండవ షెడ్యూల్ ప్రారంభం అయిన వెంటనే కరోనా సెకండ్ వేవ్ కారణంగా నిలిపి వేయాల్సి వచ్చింది. షూటింగ్ నిలిచి పోవడంతో మహేష్ బాబు మరోసారి ఇంట్లో పిల్లలతో సమయం గడుపుతున్నాడు. సితార మరియు గౌతమ్ లతో మహేష్ బాబు ఎక్కువగా సమయంను గడుపుతూ ఉన్నాడు. రెగ్యులర్ గా సోషల్ మీడియాలో మహేష్ బాబు ఫొటోలు మరియు వీడియోలు సందడి చేస్తూనే ఉన్నాయి. నమ్రత మరియు సితార లు ఇన్స్టాగ్రామ్ ద్వారా ఎప్పటికప్పుడు పోస్ట్ లు చేస్తూ వస్తున్నారు. తాజాగా మహేష్ బాబు పెట్ డాగ్ తో ఆడుకుంటున్న ఫొటోను నమ్రత షేర్ చేసింది. వారి ఉదయం ఇలా సరదాగా అంటూ కామెంట్ పెట్టింది. అభిమానులు పెద్ద ఎత్తున ఈ ఫొటోను లైక్స్ చేశారు. మహేష్ బాబు సర్కారు వారి పాట సినిమా జూన్ చివరి వరకు ప్రారంభించేందుకు గాను ప్రయత్నాలు చేస్తున్నారు. అన్ని అనుకున్నట్లుగా జరిగితే వచ్చే ఏడాది సంక్రాంతికి సర్కారు వారి పాటను విడుదల చేయాలని భావిస్తున్నారు. కీర్తి సురేష్ హీరోయిన్ గా నటిస్తుంది. పరశురామ్ దర్శకత్వం లో ఈ సినిమా రూపొందుతూ ఉండగా థమన్ సంగీతాన్ని అందిస్తున్నాడు.

## బుల్లితెర అంటేనే ఫిరంగులు విసురుతున్న నటి



పూనమ్ కౌర్ ..పరిచయం అవసరం లేని పేరు ఇది. ఇటీవల పలు వివాదాల్లో ఈ పేరు ప్రముఖంగా హెడ్ లైన్స్ లోకి వచ్చింది. ఇక సోషల్ మీడియాల్లో పూనమ్ నిరంతరం ఎంతో యాక్టివ్ గా ఉంటూ పలు రాజకీయ సామాజిక అంశాలపై స్పందిస్తున్నారు. అయితే తనకు గిట్టని విధంగా ఎవరైనా ప్రచారం చేస్తే కౌంటర్లు అంతే ఇదిగా పడిపోతున్నాయి. ఇంతకుముందు బిగ్ బాస్ ప్రతినిధుల్ని కలిసిన పూనమ్ అని రాంగ్ ప్రచారం చేసిన కొందరిని దులిపేసింది. అసలే నేను కలవడమేంటి? వాళ్లే నన్ను వచ్చి కలిసారు. చేసే ఆసక్తి లేదని పంపేశాను! అంటూ తెలిపారు. ఇక ఆర్కా మీడియా వాళ్లు అడిగారు కాబట్టే బుల్లితెర ప్రవేశానికి ఓకే అన్నానని ఆ తర్వాత వేరే చానెళ్ల వాళ్లు కాల్ చేసినా నేను చేయలేనని చెప్పానని పూనమ్ అనడం కొసమెరుపు. తన స్నేహితులు కుటుంబ సభ్యులకు చానెల్ వాళ్లు కాల్ చేస్తున్నారు! అంటూ వచ్చిన కథనాలపై పూనమ్ ఫైర్ అయ్యారు. తనకు అసలు టీవీ షోలు చేసే ఆలోచనే లేదని వార్నింగులు ఇవ్వడంపై సర్వత్రా చర్చనీయాంశమైంది. స్వర్ణఖడ్గం సిరీస్ కి ఓకే చెప్పడానికి ఆర్కా మీడియా అంతటి పెద్ద సంస్థ తనని సంప్రదించడమేనని కూడా తెలిపారు. దీనినిబట్టి పూనమ్ ఇకపైనా నటిస్తే కేవలం వెండితెరకు మాత్రమే. బుల్లితెర రియాలిటీ షోలు వగైరా తనకు నచ్చవని అర్థమైపోయినట్టే.

## ఫిల్మిండస్ట్రీ క్రూరత్వంపై ఇలియానా కామెంట్స్



సినీరంగంలో సుమారు 15ఏళ్లుగా కెరీర్ ని సాగిస్తోంది ఇలియానా. ఇటీవల ఈ గోవా బ్యూటీ కెరీర్ ఏమంత బాలేదు. వరుస వైఫల్యాలు తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నాయి. మొన్నటికి మొన్న అభిషేక్ బచ్చన్ తో కలిసి నటించిన ది బిగ్ బుల్ చిత్రాన్ని ఓటీటీలో రిలీజ్ చేయడంతో తనవంతు ప్రచారం కోసం తపించింది. తాజాగా ఇలియానా సినీపరిశ్రమ క్రూరత్వంపై ఓపెనైంది. ఇక్కడ పరిస్థితులు క్రూరంగా ఉంటాయని ఒక్కోసారి కఠినమైన దశను ఎదుర్కోవాల్సి ఉంటుందని వెల్లడించింది. అయితే ఎంత కఠినమైన పరిశ్రమ అయినా కానీ కొన్ని అవకాశాలిచ్చి ప్రోత్సహిస్తుందని పాజిటివ్ విషయాన్ని ఇలియానా ప్రస్థావించింది. వ్యాపారం అంటే లాభనష్టాల్ని భేరీజు వేసేది. నష్టపోతే పరిశ్రమ ఆదరించదని తెలిపింది. సినిమా బిజినెస్ లో ఉన్న క్రూరత్వం గురించి మాట్లాడుతూ- ప్రతిదీ ప్రజలందరికీ వర్తిస్తుంది. ఒక కళాకారుడిగా ప్రేక్షకులు మనల్ని మన సినిమాలు చూడాలని కోరుకుంటాం. కానీ సినీ పరిశ్రమలో మనుగడ అంత సులువేమీ కాదు. చాలా క్రూరమైన ప్రదేశంగా ఉంటుందనే వాస్తవాన్ని తెలుసుకోవాలి%----% అని ఇల్లీ అనుభవ పూర్వకంగా వ్యాఖ్యానించింది. ఏదేమైనా ఇలియానా డి క్రజ్ ఈ ఎదురుదెబ్బలను బహిరంగంగా అంగీకరించింది. నటిగా ఈ పరిశ్రమలో నిలబడటానికి ఉన్న ఇబ్బందులను ఆమె అర్థం చేసుకుంది. ప్రియుడితో బ్రేకప్ అవ్వడం వ్యక్తిగతంగా ఇలియానాను తీవ్రంగా కుంగుబాటుకు గురి చేసింది. ప్రస్తుతం ఇలియానా రణదీప్ హుడా సరసన ఓ చిత్రంలో నటిస్తోంది. అలాగే తన రెస్టారెంట్ బిజినెస్ .. చాక్లెట్ బిజినెస్ లను విస్తరించే ప్రయత్నంలో ఉంది.

## పవర్ స్టార్.. పవర్ ఫుల్ డెసిషన్!



'వకీల్ సాబ్'తో పవర్ స్టార్ గ్రాండ్ రీ-ఎంట్రీ ఇచ్చారు. మహిళల తరపున పోరాడే లాయర్ పాత్రలో విశ్వరూపం చూపించారు పవన్. ఈ సినిమా తర్వాత మరో మూడు చిత్రాలు లైన్లో ఉన్న సంగతి తెలిసిందే. ఇందులో భల్లాల దేవ రానాతో స్క్రీన్ షేర్ చేసుకుంటున్న 'అయ్యప్పనుమ్ కోషియం' రీమేక్ ఒకటికాగా.. దర్శకుడు క్రిష్ రూపొందిస్తున్న పీరియాడికల్ పవర్ ఫుల్ ఎంటర్ టైనర్ 'హరిహర వీరమల్లు'. ఈ రెండు కంప్లీట్ అయిన తర్వాత హరీష్ శంకర్ మూవీ లైన్లోకి రానుంది. అయితే.. పార్టీని నడిపేందుకే మళ్లీ సినిమాలు తీస్తున్నానని చెప్పారు పవన్. దాన్ని నిజం చేస్తూ.. వరుసగా సినిమాలు అనౌన్స్ చేశారు. రాజకీయాల్లోకి వెళ్లడానికి ముందు వరకు పవన్ నుంచి ఏడాదికి ఒక చిత్రం వస్తే గొప్ప అన్నట్టుగా ఉండేది పరిస్థితి. కానీ.. ఇప్పుడు సాధ్యమైనంత తక్కువ కాలంలో.. వీలైనన్ని ఎక్కువ సినిమాలు చేయాలన్నదే పవన్ కాన్సెప్ట్. ఇందులో భాగంగానే ఒకేసారి నాలుగు సినిమాలను అనౌన్స్ చేసిన పవన్.. ముందుగా వకీల్ సాబ్ ను వదిలాడు. ఒక్కో సినిమా అంటే టైమ్ ఎక్కువ పడుతుందని భావించారేమో.. ఏకంగా రెండు సినిమాలను ఏకకాలంలో సెట్స్ పైకి తెచ్చేశారు. కరోనా సెకండ్ వేవ్ విజృంభించే వరకూ ఏకే రీమేక్ వీరమల్లు సెట్స్ కు షిఫ్ట్ ల వారీగా వెళ్లేవారు పవర్ స్టార్. ఉదయం ఒక షూటింగులో మధ్యాహ్నం మరో సెట్ లో కనిపిస్తూ.. పార్ లాల్ గా నడిపించారు. సెకండ్ వేవ్ ఎఫెక్ట్ తో షూటింగులు ఆగిపోవడం పవన్ కూడా కొవిడ్ బారిన పడడంతో అంతా మారిపోయింది. లేటెస్ట్ ప్డేట్ ప్రకారం పవన్ పూర్తి ఫిట్ గా సిద్ధమయ్యారని తెలుస్తోంది. షూటింగులు ఎప్పుడు మొదలు పెడితే అప్పుడు సెట్స్ కు వెళ్లేందుకు రెడీగా ఉన్నారట. అంతేకాదు.. రెండు షూటింగులనూ గతంలో మాదిరిగానే ఏకకాలంలో రన్ చేయాలని మేకర్స్ కు చెప్పారట. మొత్తానికి మరోసారి పవర్ ఫుల్ డెసిషన్ తీసుకున్నారన్నమాట. కాగా.. ఇందులో వీరమల్లును సంక్రాంతికి వదలాలని అనుకున్నారు. ఏకేను అంతకన్నా ముందే సెప్టెంబర్ నాటికే రిలీజ్ చేయాలని అనుకున్నారు. మరి మారిన పరిస్థితుల నేపథ్యంలో చిత్రీకరణ ఎప్పుడు పూర్తవుతుందో? రిలీజులు ఎప్పుడు పెట్టుకుంటారో చూడాలి.

## మర్రిచెట్టు తొర్రలో చిక్కిన బికినీ సోయగం



నేటితరంలో స్పీడున్న కథానాయికల్లో కియరా అద్వాణీ రైజింగ్ గురించి తెలిసిందే. టాలీవుడ్ లో భరత్ అనే నేను- వినయ విధేయ రామా చిత్రాల్లో కనిపించిన కియరా గ్లామరస్ పాత్రలతో బాలీవుడ్ లో రాణిస్తోంది. గత కొంతకాలంగా కుర్రహీరో సిద్ధార్థ్ మల్హోత్రాతో సీక్రెట్ గా ప్రేమాయణం సాగిస్తోందన్న ప్రచారం సాగుతోంది. కానీ దానిపై కియరా కానీ సిద్ధార్థ్ కానీ స్పందించనే లేదు. ఇక నిరంతరం కియరా ఇన్ స్టా వేదికగా వరుస ఫోటోషూట్లతో అభిమానులకు బోలెడంత వినోదం పంచుతోంది. తాజాగా కియరా బికినీ బీచ్ లుక్ హాట్ టాపిక్ గా మారింది. నిజానికి ఇది మాల్దీవుల విహారానికి సంబంధించిన ఫోటో. జనవరిలో సిద్ధార్థ్ మల్హోత్రాతో కలిసి బికినీ బీచ్ సెలబ్రేషన్ కి వెళ్లినప్పటి త్రోబ్యాక్ ఫోటో ఇది. మరోసారి అభిమానులు వైరల్ గా షేర్ చేస్తున్నారు. కియరా రెడ్ ఫ్లోరిష్ బికినీ ధరించింది. స్టైలిష్ గా కూల్ గ్లాసెస్ ధరించి కనిపిస్తోంది. ఆ బాటమ్ లో ఎరుపు రంగు దుపట్టాను కప్పుకుంది. ఇక బీచ్ ని విడిచిపెట్టి కాస్త సుదూరంగా ఉన్న మర్రిచెట్లు ప్రదేశంలో కియరా ఇలా కెమెరాకు ఫోజులిచ్చింది. ఇంతకీ ఆ ఫోటో తీసింది ప్రియుడు మల్హోత్రాయేనా? అంటూ అప్పట్లో యువతరం హాట్ కామెంట్లు చేశారు. కానీ దేనికీ స్పందించలేదు ఈ బ్యూటీ. కెరీర్ మ్యాటర్ కి వస్తే... కియారాను చివరిసారిగా %--%ఇందూ కి జవానీ%--% లో ఆదిత్య సీల్ తో కలిసి కనిపించారు. ఆమె తదుపరి సిధార్థ్ తో %--%షెర్షా%--% లో కనిపిస్తుంది. ఈ చిత్రం జూలై 2 న విడుదల కానుంది. వరుణ్ ధావన్- అనిల్ కపూర్- నీతు కపూర్ లతో %--%జగ్ జగ్ జీయో%--%లోనూ నటిస్తోంది. భూల్ భులయ్యా చిత్రంలోనూ కియరా కథానాయిక.




# స్నేహా గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్

www.snehaclub.org
www.snehanews.com
www.ambedkartv.org
www.ambedkarrajaneethi.com

మిత్రులారా !

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ గారి 1956 మార్చ్ 18 నాటి ఆగ్రా ప్రసంగం మరియు ఎకనమిక్ విజన్ స్ఫూర్తి తో, వారి ఆశయాల సాధనకు తన వంతు బాధ్యతగా 2001 లో డాక్టర్ కటికల శివ భాగ్యారావు IRS గారు ప్రభుత్వ ఉద్యోగం చేస్తూనే తన పే బ్యాక్ టు సొసైటీ దృక్పథంతో స్నేహా క్లబ్ ను మొదలు పెట్టి రెండు రాష్ట్రాల్లో ఉన్న సుమారు 2 లక్షల మంది బహుజనులు ఆచరణాత్మక అంబేడ్కరిజం వైపు నడిచే విధంగా ఉత్సాహపరిచారు. ఈ 20 సంవత్సరాల్లో సుమారు12 కోట్ల విరాళాలతో 17 లక్షల మందికి ప్రత్యక్షంగా విద్యాభివృద్ధికి సహాయ పడి 3 వేల మంది ఉద్యోగాలు పొందేలా కృషి చేసింది. 2001లో స్నేహా క్లబ్ తో మొదలై 2020 వరకు 16 సంస్థలు గా ఎదిగి పారదర్శకంగా దిగ్విజయంగా నడుస్తున్నాయి. బహుజనులఅభివృద్ధే అంబేడ్కరిజం. అంబేడ్కరిజాన్ని కాంక్షించే ప్రతి ఒక్కరూ ఈ దిగువ తెలిపిన సంస్థల్లో స్వచ్ఛందంగా సభ్యులుగా గానీ సపోర్టర్స్ గా గానీ చేరడానికి ఇదే మా ఆహ్వానం.

1. స్నేహా క్లబ్: మనల్ని మనం గౌరవించుకుంటూ ఏ ఇతర కులాన్ని గానీ, మతాన్ని గానీ, వ్యక్తిని గానీ అగౌరవ పరచకుండా /కించపరచకుండా డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ గారు చెప్పిన పే బ్యాక్ టు సొసైటీ కి కృషి చేయడం.

2. స్నేహా మ్యారేజ్ బ్యూరో: మానవ సంబంధాలు ఆర్థిక సంబంధాల మీదే ఆధారపడుతున్న ఈ సమాజంలో తక్కువ ఖర్చుతో స్నేహా సభ్యులకు మరియు ఇతరులకు వివాహ సంబంధ బాంధవ్యాలను పరిచయం చేయడం. వివాహం నిశ్చయము అయ్యాక ఆయా కుటుంబాలు హాస్టల్ విద్యార్థులకు / పేద విద్యార్థులకు పుస్తకాలు గానీ, మంచి ఆహారాన్ని అందించేలా చూడడం.

3.స్నేహా వాణి: స్నేహా క్లబ్ నిర్వహించే సేవా కార్యక్రమాలను మరియు సభ్యులకు సంబంధించిన కవితలు, గేయాలు ప్రచురించి సాహిత్యం వైపు, సేవ వైపు ప్రోత్సహించడం కోసం ప్రారంభించిన తెలుగు మాసపత్రిక.

4.స్నేహా మ్యాక్స్: ప్రజల నుంచి అధిక వడ్డీకి అంటే 12 % నుండి 16% వరకు డిపాజిట్లు సేకరించి పేద ప్రజలకు అదే వడ్డీ రేటుతో అప్పులు ఇచ్చి వారి ఆర్థిక అభివృద్ధికి సహకరించడం.

5. స్నేహా స్ఫూర్తి చిట్ ఫండ్స్ : సభ్యులకు ఇచ్చే లాభాలను సభ్యులకు ఇస్తూ కంపెనీకి వచ్చే లాభాలను సేవా కార్యక్రమాలకు వాడుతున్న ప్రపంచ ఏకైక సంస్థ.

6. స్నేహా టీవీ : వికేంద్రీకరణ పద్ధతిలో ప్రతి ఒక్కరినీ మీడియా అధిపతులుగా చేసి ప్రజల పక్షాన నిలుస్తున్న ఏకైక టీవీ ఛానల్.

7. ప్రజాపాలన: విలేకరులను ఆయా ప్రాంతాలలో వికేంద్రీకరణ పద్ధతిలో పత్రికాధిపతులుగా చేయాలనే సంకల్పంతో ప్రారంభించిన తెలుగు దిన పత్రిక.

8. అంబేడ్కర్ టీవీ ( మాస్టర్ కీ టీవీ ఛానల్) : ప్రపంచంలో మొట్టమొదటి సారిగ వికేంద్రీకరణ పద్ధతిలో ప్రత్యేకంగా బహుజనుల సమస్యల మీద ఏర్పాటు చేస్తూ ప్రతి బహుజనుడిని భాగస్వామిని చేస్తున్న ఏకైక మీడియా సంస్థ.

9. రైతు ఉత్పత్తి సంస్థ ( ఫార్మర్స్ ప్రోడక్ట్స్ కంపెనీ): చిన్న, సన్నకారు రైతులయిన బహుజనులకు నాణ్యమైన విత్తనాలను, ఎరువులను సరసమైన ధరలకే అందించి వారి ఉత్పత్తులను గిట్టుబాటు ధరలకే అందేలా చేయడం.

10. మెర్కాన్ ఇండియా: సభ్యులందరికి డిస్కౌంట్ ధరలకే మెడిసిన్స్, ఇతర వైద్య సేవలను వారి ఇంటివద్దకే ( డోర్ స్టెప్ ) అందించడం.

11. 9స్టార్ ప్రొడక్ట్స్: నాణ్యమైన పచ్చళ్ళు మరియు ఇతర ఆహార ఉత్పత్తులను ఆన్ లైన్ లో బుక్ చేసుకుంటే సరసమైన ధరలకే అందించబడును.

12. మై డాక్టర్ ఛాయిస్: తెలుగు రాష్ట్రాలలో గల డాక్టర్లను అందరినీ వారి వారి విభాగాల వారిగా ఆయా ప్రాంతాల వారిగా డాక్టర్స్ వివరాలను వెబ్ సైట్ లో పొందుపరచడం.

13. స్నేహా హౌసింగ్: సభ్యులందరికీ మార్కెట్ ధరకంటే తక్కువ ధరకే ఇళ్లను (హౌసెస్) , ఇళ్ల స్థలాల ( హౌసింగ్ ప్లాట్స్)ను అందించడం.

14. అంబేడ్కర్ రాజనీతి మూవ్ మెంట్: బహుజన సమస్యలను డిమాండ్స్ రూపంలో మండల, అసెంబ్లీ, జిల్లా స్థాయిల్లో చర్చా కార్యక్రమాలు నిర్వహించి బహుజనుల్లో అవగాహన కల్పించడం. ఈ డిమాండ్స్ ను ఒప్పుకునే వారిని సభ్యులుగా చేర్చుకుని డిమాండ్స్ సాధన కోసం ప్రభుత్వం మీద ప్రెజర్ గ్రూప్గా తయారు కావడం.

15. బహుజన బిజినెస్ పేజెస్ (ఎల్లో పేజెస్): బహుజన సాహిత్యం మీద రచయితలు రాసిన, ముద్రించిన పుస్తకాలు, బహుజనులు తయారు చేసిన వస్తువులు, బహుజనుల హీరోల , బహుజన డాక్టర్స్, లాయర్స్, బిల్డర్స్, ఆర్కిటెక్ట్, ఆర్టిస్ట్స్ సేవల వివరాలు, ఎన్జీవోలు, ప్రభుత్వ జీవో లు తదితర అంశాలను వెబ్ సైట్ లో పొందుపరచడం.

16. బహుజన బజార్: బహుజన సాహిత్యాన్ని కోరుకునే ప్రతి ఒక్కరికి వారి ఇంటికే చేర్చాలనే సంకల్పంతో అమెజాన్, ఫ్లిప్ కార్ట్ లాగా బహుజన సాహిత్యాన్ని ఆన్ లైన్ లో బుక్ చేసుకుంటే వారికి చేర్చడం. అదే విధంగా బహుజనులు తయారు చేసే ప్రొడక్ట్స్ ను బహుజనులు సపోర్ట్ చేసుకుంటే బహుజన వ్యాపారుల అభివృద్ధితో పాటు బహుజనుల ఐక్యత దేశాభివృద్ధి సాధించవచ్చు.

స్నేహా గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్

www.bahujanabusinesspages.com www.bahujanabazar.in


Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at :SEHASAI PRINTERS, D. 3-88, CHANRA TEATRE, GOSALA MAIN ROAD PENAMALURU MANDAL, DIST KRISHNA , ANDHRAPRADESH.,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com